
Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




సంపుటి : 01 సంచిక : 84 హైదరాబాద్ ఆదివారం 19 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04



## బిజెపిలో కెసిఆర్ కోవర్టులు

కెసిఆర్ అవినీతిపై బిజెపి డొల్ల మాటలు


- ఈటెల రాజేందర్ లక్ష్యంగా రాములమ్మ ఫైర్
- బండి సంజయ్‌ను తొలంగించడంతోనే బిజెపి ఫినిష్
- అవినీతిపై చర్యలు తీసుకోవడంలో వెనక్కితగ్గారు
- బిజెపి, బిఆర్ఎస్‌లు ఒక్కటేనని రుజువయ్యింది
- అందుకే బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరా
- మీడియా సమావేశంలో విజయశాంతి వెల్లడి

తెలంగాణ వీణ, హైదరాబాద్, బిజెపిలో కెసిఆర్ కోవర్టులు ఉన్నారని, బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని తేలిపోవడంతో ఇక బిజెపిలో ఇమడలేక కాంగ్రెస్‌లోకి వచ్చానని విజయశాంతి అన్నారు. కేసీఆర్ అవినీతిపై అన్ని ఆధారాలు ఉన్నాయని ఆయనపై చర్యలు తీసుకుంటామని, అరెస్టు చేస్తామని చెప్పిన బిజెపి మాట మిగతా 2లో..

## కమీషన్ల కేసీఆర్

- కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన సమయం ఇదే
- అవినీతితో నిండిన కారు..
- మోదీ సంక్షేమ గ్యారేజీలో పడేయాలి
- బీజేపీకి వేసే ఓటు తెలంగాణ, దేశ భవిష్యత్తును మారుస్తుంది
- నిధులను దుర్వినియోగం చేస్తున్న సిఎం కేసీఆర్
- బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిసాధ్యం
- ఎన్నికల హామీలు అమలు చేయడంలో కేసీఆర్ విఫలం
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

తెలంగాణ వీణ, నల్గొండ/గద్వాల: బీజేపీకి మీరు వేసే ఓటు తెలంగాణ.. దేశ భవిష్యత్తును మారుస్తుందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి పేర్కొన్నారు. అవినీతితో నిండిన కారును మోదీ సంక్షేమ గ్యారేజీలో పడేసే సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. కమీషన్ల కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన సమయం ఇదేనని స్పష్టం చేశారు. నల్గొండలో ఏర్పాటు చేసిన బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొన్న ఆయన.. బీఆర్?ఎస్? లక్ష్యంగా విరుచుకుపడ్డారు. స్మార్ట్ సిటీ కింద నల్గొండ అభివృద్ధికి మోదీ సర్కార్ రూ.400 కోట్లు ఇచ్చిందని అమిత్? షా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కేసీఆర్ దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్? రెండూ కుటుంబ పార్టీలే అని విమర్శించారు. తమ వారసులను పదవుల్లో కూర్చోబెట్టడమే ఆ పార్టీల లక్ష్యమని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే భారతీయ జనతా పార్టీ గెలిస్తే.. సీఎం అయ్యేది తమ వారసులు కాదని.. బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని పునరుద్ఘాటించారు. మిషన్ భగీరథ పేరుతో బీఆర్?ఎస్? నేతలు రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని అమిత్? షా ఆరోపించారు. మియాపూర్ భూ కుంభకోణంలో మిగతా 2లో..







## రికార్డు స్థాయిలో ఎన్టీఆర్ స్మారక నాణెం అమ్మకాలు

2లో..




## బిజెపి సకలజనుల సౌభాగ్య నినాదం

ఇదే పేరుతో మేనిఫెస్టో ప్రకటన

- పది అంశాలతో కార్యాచరణ విడుదల
- పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గిస్తామని హామీ
- ఆరు నెలలకోమారు ఉద్యోగాల కల్పన
- మహిళలు, నిరుద్యోగులు, రైతులకు మేలు చేకూరేలా పలు హామీలు
- పార్టీ కార్యాలయలంలో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

2 లో..



## మల్లారెడ్డి అఫడవిట్‌పై పటిషన్ కొట్టివేత

తెలంగాణ వీణ జనరల్ : మంత్రి మల్లారెడ్డి అఫిడవిట్‌ను సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. మంత్రి మల్లారెడ్డి వేసిన నామినేషన్లో తప్పులు ఉన్నాయని, ఈ విషయాన్ని సంబంధిత రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదని అంజిరెడ్డి అనే వ్యక్తి హైకో ర్టులో పటిషన్ దాఖలు చేశారు. మల్లారెడ్డి నామినేషన్‌ను తిరస్కరించేలా ఆదేశాలు జారీ చేయాలని అతను కోర్టు కోరారు. ఇక దీనిపై శనివారం విచారణ చేపట్టగా.. ఆఫిడవిట్‌లోని అభ్యంతరాలపై ఫిర్యాదు దారుడికి రిటర్నింగ్ అధికారి ఇప్పటికే సమాధానమిచ్చినట్టు ఎన్నికల కమిషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో మంత్రి మల్లారెడ్డిపై వేసిన పటిషన్ హైకోర్టు కోట్టివేసింది.

## ఓటు వజ్రాయుధం

- పదేళ్ల తెలంగాణ అభివృద్ధిపై చర్చించండి
- నాడు..నేడు ఎలా ఉందో గ్రామాల్లో చర్చ చేయాలి
- ఎవరో చెప్పిండని ఓటేసి బాధపడొద్దు
- ఎవరికి ఓటేస్తే బాగుపడతమో ఆలోచన చేయాలి
- చేర్యాల సభలో సిఎం కెసిఆర్ పిలుపు



తెలంగాణ వీణ : సిద్దిపేట : ఎన్నికల్లో ఆషామాషీగా, అలవోకగా.. చిన్నాయన చెప్పిండని.. బామ్మర్ది చెప్పిండని ఓటు వేయొద్దని.. సొంత విచక్షణతో ఓటుహక్కును వినియోగించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపునిచ్చారు. పదేళ్లకు ముందు తెలంగాణ..పదేళ్ల తరవాత తెలంగాణ ఎలా ఉందో గుర్తించి ఓటేయాలన్నారు. తెలంగాణ కోసం గత పదేళ్లుగా ఎంతో కృషి చేస్తున్నామని, దానిని తిరిగి నిలబెట్టాల్సిన బాధ్యత ప్రజలదేనని అన్నారు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజాస్వామ్య పక్రియలో రావాల్సినంత పరిణితి రాలేదన్నారు. ఎక్కడైతే వచ్చిందో ఆ దేశాలు బ్రహ్మాండంగా దూసుకుపోతున్నాయి. మనదగ్గర ఎలక్షన్లు వచ్చినయంటే అన్నీ అబద్ధాలు, అభాండాలు, బద్నాంలు, బట్టకాల్చిమీదేసుడు, లొల్లులు, కొట్లాడుకునడు.. కత్తులుపట్టి పొడుసుడు ఇవన్నీ కళ్లారా చూశాం. అమెరికాలాంటి దేశాల్లో సభలు కూడా జరుగవ్. టీవీల్లోనే మిగతా 2లో..



2లో..

## నేడు రాష్ట్రానికి ప్రియాంక గాంధీ

## ఎన్నికల ఓటింగ్‌శాతం పెంచడమే లక్ష్యం

అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్న ఎన్నికల కమిషన్
పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సర్వం సిద్ధం

8లో..




## నేడే వరల్డ్ కప్ ఫైనల్



క్రీడల పేజీలో

# బిజెపిలో కెసిఆర్ కోవర్టులు

మొదటిపేజీ తరువాయి..

తప్పిందని అన్నారు. అయితే ఈ కారణంతోనే తాను బీజేపీలో చేరానని కానీ ఇప్పుడు బీజేపీ , బీఆర్ఎస్ ఒక్కటేనని తేలిపోవడంతో మళ్లీ కాంగ్రెస్‌లోకి రాలేక తప్పలేదన్నారు. రెండు రోజుల కిందటి వరకూ బీజేపీలో ఉన్న ఆమె ఆమె.. రాజీనామా చేసి మల్లిఖార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ లో చేరానని పాత మిత్రులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి కారణం బీజేపీ పెద్ద తప్పు చేయడమేన్నారు. ఉద్యమ నాయకురాలుగా , పార్లమెంట్ లో కొట్లాడిన తెలంగాణ నాయకురాలుగా ఉన్నానని.. రాష్ట్రమే ముఖ్యమని 25 సంవత్సరాలు పనిచేశానని గుర్తు చేశారు. కాంగ్రెస్ విడిచి బీజేపీ కి వెళ్ళడానికి కారణం.. కేసీఆర్ అవినీతిపరుడిని అరెస్టు చేసి చర్యలు తీసుకుంటామని ఉద్యమకారులకు బీజేపీ అధిష్టానం మాట ఇచ్చిందన్నారు. కేసీఆర్ పై చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తో బీజేపీ లో చేరామన్నారు. నెలలు ,సంవత్సరాలు గడిచిన కేసీఆర్ పై చర్యలు తీసుకోలేదనన్నారు. మోడీ , అమిత్ షా , నడ్డా ని అడుగుతున్నానని ఆధారాలన్నీ ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోరని విజయశాంతి ప్రశ్నించారు. తెలంగాణకి ఎప్పుడు వచ్చినా కేసీఆర్ అవినీతిపరుడు ,కుటుంబ పాలన అని విమర్శిస్తారన్నారు. కేసీఆర్ అవినీతి పై ఆధారాలతో సహా వారి దగ్గర ఉన్నాయని.. ఏటీఎం , కుటుంబ పాలన ,దొంగ అని వచ్చి చెప్తారని కానీ ఎందుకు చర్యలు తీసుకోరని విజయశాంతి ప్రశ్నించారు. ప్రధాని మోదీకి పూర్తి మెజారిటీ ఉండికూడా కేసీఆర్ మీద ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అందుకే బీజేపీ ,బీఆరెస్ ఒకటేన్నారు. తెర ముందు ఒకలా..తెర వెనుకాల ఒకలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజలు ,బీజేపీ కార్యకర్తలు , ఉద్యమకారులు పిచ్చోళ్ళు అయ్యారన్నారు. చివరి నిముషం వరకు యాక్షన్ తీసుకుంటారని చూశా కానీ.. ఏ చర్యలు తీసుకునే పరిస్థితి లేకపోవడంతో పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరానన్నారు. బండి సంజయ్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఆయనను ఎందుకు తీసేస్తున్నారని చెప్పాను.. ఎన్నికలకు 4 నెలల ముందు అధ్యక్షుడు మారిస్తే బీజేపీ డిజస్టర్ అవుతుందని చెప్పా... అయినా మార్చారన్నారు. బీజేపీలో ఒక నాయకుడిని మొక్క నాటినట్టు నాటారు.. ఆ నాయకుడే అధ్యక్షుడిని మార్చాలని పదే పదే చెప్పారు. చివరికి మార్చారన్నారు. సీఎం కేసీఆర్ నాటిన ఒక మొక్క బీజేపీ పార్టీని నాశనం చేసిందని విజయశాంతిసంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి ఈటల రాజేందర్‌ని ఉద్దేశించి రాములమ్మ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈటలపై కేసీఆర్ పెట్టిన కేసులు ఏమయ్యాయి?.. బీజేపీ దానికదే నాశనం అయిందని విజయశాంతి అన్నారు. శనివారం నాడు ఆమె గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్‌ని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మార్చడంతోనే బీజేపీ గ్రాఫ్ పడిపోయింది. బండి సంజయ్‌ని సడెన్‌గా తీసేశారు. బండి సంజయ్‌ని తీసేయవద్దని చెప్పాను.సంజయ్‌ని తీసివేయడం లేదని మాకు చెప్పి సడన్‌గా అధ్యక్ష పదవీ నుంచి తప్పించారు. బీజేపీ తప్పు చేసింది కాబట్టే కాంగ్రెస్ పార్టీలో చేరాను. తెలంగాణ కోసం నా జీవితాన్ని త్యాగం చేశానని వివరించారు. ఉద్యమకారులకు బీజేపీ మాట ఇచ్చింది. కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని బీజేపీ నమ్మకాన్ని ఇచ్చింది కాబట్టే ఆ పార్టీలోకి వెళ్లాను. బీజేపీలోకి వెళ్లి నెలలు, సంవత్సరాలు గడిచినా కేసీఆర్‌పై చర్యలు తీసుకోలేదు. కేసీఆర్‌పై చర్యలు ఎందుకు తీసుకోలేదని మోదీనే అడుగుతున్నా. ఆధారాలు ఉన్నా కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. మోదీ, షా, నడ్డా తెలంగాణకి వచ్చినప్పుడల్లా కేసీఆర్‌పై ఆరోపణలు చేశారు. కానీ చర్యలు తీసుకోలేదు.మోదీకి మెజారిటీ ఉన్నా కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదని విజయశాంతి ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి నాపై మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకి మంచి బుద్ధి రావాలని కోరుకుంటున్నాను. నన్ను విమర్శించే వాళ్లు నోరు అదుపులో పెట్టుకోవాలి. కేసీఆర్ నన్ను సస్పెండ్ చేశారు. నేనే రాజీనామా చేశానని ప్రచారం చేశారు. కేసీఆర్‌ని గద్దె దింపడం కోసం ఎంత దూరమైనా వెళ్తా. ఆనాటి కాంగ్రెస్ నాయకుల్లో కొంతమందిని కేసీఆర్ కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉంది. మా పార్టీ వాళ్లని కలుసుకోవడం ఆనందంగా ఉందని విజయశాంతి అన్నారు. బీజేపీ చేజేతులా వారి పార్టీ వారే నాశనం చేసుకున్నారని విజయశాంతి తేల్చి చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం ఉందన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిన ఎందుకు చర్యలు తీసుకోలేదు.. ఒప్పందం ప్రకారమే చేశారా అని ప్రశ్నించారు. నన్ను తిట్టే హక్కు ..బీజేపీ , బీఆరెస్ లకి ఎక్కడిదన్నారు. తాను డబ్బు కోసం , పదవుల కోసం పార్టీలు మారే వ్యక్తిని కాదన్నారు. ఇప్పటి బీజేపీలో ఎలాంటి విలువలు లేవన్నారు. ఇకపోతే బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతికి పార్టీలో కీలక పదవి దక్కింది. ప్రచార కమిటీ, ఎ `లానింగ్ కమిటీలలోకి రాములమ్మని పార్టీ తీసుకుంది. ప్రచార కమిటీ చీఫ్ కోఆర్డినేటర్, ప్లానింగ్ కమిటీ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించింది. మహేశ్వరం టికెట్ ఆశించిన పారిజాతకు కూడా కన్వీనర్ బాధ్యతలు అప్పగించారు. మొత్తం 15 మంది కన్వీనర్లను ప్రకటించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కి కాంగ్రెస్ పార్టీయే ప్రత్యామ్నాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను ఫాంహౌస్‌కే పరిమితం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరినట్లు ఆమె పేర్కొన్నారు.

## నేడు రాష్ట్రానికి ప్రియాంక గాంధీ

హైదరాబాద్, తెలంగాణ వీణ, ఆదివారం రాష్ట్రానికి ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండు నియోజకవర్గాల్లో ప్రచారం చేయనున్నారు. అనంతరం తిరిగి నాందేడ్ వెళ్లనున్నారు. ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఇదే. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చి పదేళ్లు అయిన ఇంకా అక్కడ అధికారంలోకి రాకపోవడంతో.. ఈసారి ఎలాగైనా అధికారం చేపట్టాలనే లక్ష్యంతో కాంగ్రెస్ నాయకత్వం ఉంది. ఇందులో భాగంగా జాతీయనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ), ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డిలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలల్లోకి.. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఓటర్లలోకి తీసుకొని వెళుతున్నారు. ఈక్రమంలో ఓటర్లను ఆకర్షించడానికి ప్రియాంక గాంధీ ఆదివారం రాష్ట్రానికి వచ్చి రెండు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రియాంక గాంధీ.. ఆదివారం ఖానాపూర్, అసిఫాబాద్‌లో ప్రచారం చేయనున్నారు. అదేరోజు నాందేడ్ నుంచి హెలికాప్టర్‌లో ఖానాపూర్ రానున్న ప్రియాంక గాంధీ.. అక్కడ గంటసేపు ప్రచార కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు ఆసిఫాబాద్ చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు ఆసిఫాబాద్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. నాగోబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అక్కడినుంచి లంబాడా తండాలో మహిళలతో కలసి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ప్రచారం చేయనున్నారు. అక్కడే గిరిజన మహిళలతో ప్రత్యేక వంటకాలు చేయడంలో పాల్గొనే అవకాశం ఉంది. అనంతరం మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే అవకాశం కూడా ఉందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఇక్కడ ప్రచారం ముగియగానే తిరిగి మధ్యాహ్నం 1 గంటకు ఆసిఫాబాద్ నుంచి నాందేడ్‌కు ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ వెళ్లనున్నారు.

## రికార్డు స్థాయిలో ఎన్టీఆర్ స్మారక నాణెం అమ్మకాలు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : భారతదేశంలో ప్రముఖుల పేరిట స్మారక నాణేలు విడుదల చేయడం 1964 నుంచి కొనసాగుతోంది. అయితే, ఇప్పటివరకు అనేక మంది మహనీయుల ముఖచిత్రాలతో స్మారక నాణేలు విడుదల చేసినా, వాటిన్నింటిని మించి ఎన్టీఆర్ స్మారక నాణెం అమ్మకాల పరంగా రికార్డు సృష్టించింది. ఆగస్టు 28న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎన్టీఆర్ స్మారక నాణేన్ని విడుదల చేశారు. అప్పటినుంచి ఈ నాణేన్ని హైదరాబాద్ లోని మింట్ కాంపౌండ్ లో ముద్రిస్తున్నారు. ఇప్పటివరకు 25 వేల ఎన్టీఆర్ స్మారక నాణేలు అమ్ముడయ్యాయి. భారత్ లో ఇంతవరకు ఇదే రికార్డు అని హైదరాబాద్ మింట్ సీజీఎం వీఎన్ఆర్ నాయుడు తెలిపారు. గతంలో ఈ రికార్డు 12 వేల అమ్మకాలు కాగా... ఇప్పుడు అంతకు రెండింతల అమ్మకాలతో ఎన్టీఆర్ స్మారక నాణేలు రికార్డు నెలకొల్పాయని వివరించారు. ఇవాళ హైదరాబాదులో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ మింట్ అధికారులు కూడా హాజరై రికార్డు వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీ జనార్దన్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ పేరుతో ఏ కార్యక్రమం మొదలుపెట్టినా విజయం తథ్యమని అన్నారు. ఇప్పటివరకు దేశంలో వివిధ రంగాల ప్రముఖులు, వివిధ చారిత్రక ఘట్టాలపై 200 స్మారక నాణేలు విడుదల చేయగా, వాటిలో ఎన్టీఆర్ నాణెం అమ్మకాల పరంగా ముందు వరుసలో ఉందని తెలిపారు.

# కమీషన్ల కేసీఆర్





మొదటిపేజీ తరువాయి..

వేల కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో వేల కోట్ల కమీషన్లు తీసుకున్నారని.. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే.. డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని స్పష్టం చేశారు. బీజేపీకి మీరు వేసే ఓటు తెలంగాణ.. దేశ భవిష్యత్‌ను మారుస్తుంది. అవినీతితో నిండిన కారును మోదీ సంక్షేమ గ్యారేజీలో పడేసే సమయం వచ్చింది. కమీషన్ల కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన సమయం ఇదే. కాంగ్రెస్, బీఆర్?ఎస్? రెండు కూడా కుటుంబ పార్టీలే. తమ వారసులను పదవుల్లో కూర్చోబెట్టడమే కుటుంబ పార్టీల లక్ష్యం. భారతీయ జనతా పార్టీ గెలిస్తే.. సీఎం అయ్యేది మా వారసులు కాదు. బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని అన్నారు. జోగులాంబ శక్తి పీఠం కోసం మోదీ సర్కార్ 70 కోట్లు ఇస్తే కేసీఆర్ ప్రభుత్వం ఆ నిధులను ఖర్చు చేయలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. శనివారం అమిత్ షా గద్వాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ..''కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదు. గుర్రం గడ్డ వంతెన, గట్టులిఫ్ట్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలేదు.వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశం కేసీఆర్ కేంద్రం దృష్టికి తీసుకు రాలేదు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తక్షణమే అమలు చేస్తాం. 52 శాతం బీసీ ఓటర్లు 130 కులాలున్న బీసీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తోంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తాం. బీసీలకు బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం 3,300 కేటాయిస్తే.. కేసీఆర్ 77 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. టీఎస్పీఎస్సీ పరీక్షల రద్దు, పేపర్ లీక్‌లతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయారు. ప్రవల్లిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణం. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే రెండున్నర లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుతాం. ముస్లిం మతపర రిజర్వేషన్లు రద్దు చేస్తాం. దేశంలో, రాష్ట్రంలో 2జీ, 3జీ, 4జీ కుటుంబ పాలన నడుస్తోంది. 2జీ కేసీఆర్ ` కేటీఆర్, 3జీ ఓవైసీ మూడు తరాలు, 4జీ గాంధీ 4 తరాలు దేశాన్ని, రాష్ట్రాన్ని ఎలాయి. తెలంగాణలో బీఆర్ఎస్‌కు విముక్తి కల్పించండి. రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి మయంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని 70ఏళ్లు నాన్చింది. జనవరి 22వ తేదీన అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ జరగనుంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలందరికీ అయోధ్య దర్శనం ఉచితంగా కల్పిస్తాం'' అని అమిత్ షా స్పష్టం చేశారు.








# బిజెపి సకలజనుల సౌభాగ్య నినాదం



తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో 'సకల జనుల సౌభాగ్య తెలంగాణ' పేరుతో బీజేపీ మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేశారు. తెలంగాణ పర్యటనలో ఉన్న అమిత్ షా హైదరాబాద్‌లో శనివారం రాత్రి 'మన మోదీ గ్యారెంటీ.. బీజేపీ భరోసా ' పేరుతో కీలక అంశాలను మేనిఫెస్టోలో ప్రకటించారు. ప్రధానంగా 10 అంశాల కార్యాచరణతో దీన్ని రూపొందించారు. బీజేపీ అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, నిరుద్యోగులు, రైతులకు మేలు చేకూరేలా పలు హామీలను పొందు పరిచారు. బీసీని తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించారు. మహిళలకు 10 లక్షల ఉద్యోగాల కల్పన, కోటాతో సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను 6 నెలల్లో భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు మరో 10 రోజుల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ తమ మేనిఫెస్టో విడుదల చేసింది. హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. సకల జనుల సౌభాగ్య తెలంగాణ పేరుతో బీజేపీ మేనిఫెస్టో విడుదలైంది. ఈ సందర్భంగా తెలంగాణను ప్రగతిపథంలో నడిపేందుకు 10 అంశాల కార్యాచరణను బీజేపీ నేతలు ప్రకటించారు. ధరణి స్థానంలో మీ భూమి యాప్ అందుబాటులోకి తెస్తామని.. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. గల్ఫ్ బాధితుల కోసం నోడల్ ఏజెన్సీ, రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై విచారణకు కమిషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో తెలిపారు. మేనిఫెస్టోలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. ధరణి స్థానంలో మీ భూమి యాప్, గల్ఫ్ బాధితుల కోసం నోడల్ ఏజెన్సీ ఏర్పాటు,ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు,బీఆర్ఎస్ పార్టీ అవినీతిపై విచారణకు కమిటీ,4 శాతం ముస్లింల రిజర్వేషన్ల రద్దు,ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాకు కమిటీ,ఎస్సీల వర్గీకరణకు సహకారం,అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు,ఎరువులు, విత్తనాల కొనుగోలుకు రూ.2,500 సాయం,వరికి రూ.3,100 మద్దతు ధర,ఆసక్తి గల రైతులకు ఉచితంగా దేశీయ ఆవుల పంపిణీ, నిజామాబాద్ లో టర్మరిక్ సిటీ అభివృద్ధి, డిగ్రీ, ప్రొఫెషనల్ విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు,నవజాత బాలికలకు ఫిక్స్‌డ్ డిపాజిట్,ఉజ్వల పథకం లబ్ధిదారులకు 4 ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి వాటిని ప్రకటించారు. కేంద్రం తరహాలోనే 6 నెలలకోసారి ఉద్యోగాల భర్తీ, గ్రూప్ ` 1, 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహణ, ఇచా కోటా, అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు 6 నెలల్లో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. వయో వృద్ధులకు ఉచితంగా కాశీ, అయోధ్య యాత్ర, జాతీయ స్థాయిలో మేడారం సమ్మక్క ` సారలమ్మ జాతర నిర్వహణ వంటివి కూడా చేర్చారు. సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం, బైరాన్పల్లి, పరకాల ఊచకోతను స్మరించుకుంటూ ఆగస్టు 27న 'రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ దినం' నిర్వహణ చేస్తామన్నారు. ల్గªతులకు ఎరువుల సబ్సిడీతో (ఎకరాకు రూ.18 వేలు) పాటు రూ.2,500 ఇన్‌పుట్ అసిస్టెన్స్, పీఎం ఫసల్ బీమా యోజన కింద రైతులకు ఉచిత పంట బీమా కూడా ప్రకటించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఏడాదికి రూ.10 లక్షల ఉచిత ఆరోగ్య కవరేజీ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఏడాదికోసారి ఉచిత వైద్య పరీక్షలు. జిల్లా స్థాయిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులకు ప్రోత్సాహం. సింగరేణి ఉద్యోగులకు ఆదాయ పన్ను రీయింబర్స్ మెంట్, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు, నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ,ఎస్సీ వర్గీకరణకు సహకారం, 4 శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు వంటి కీలక అంశాలను కూడా చేర్చారు. అంతకుముందు తెలంగాణలో అమిత్ షా ప్రచారం నిర్వహించారు. గద్వాల తదితర ప్రాంతాల్లో ప్రచారం చేసి బిజెపిని గెలిపించాలని కోరారు.

# ఓటు వజ్రాయుధం



మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతరు. పార్టీ పాలసీ చెబుతరు. దానిపైనే ప్రజలు ఓటేస్తరు. ఆ పరిణితి కొంచెం కొంచెం వస్తున్నప్పటికీ ఇంకా రావాల్సిన అవసరం ఉంది. మన దేశంలో అది బాగా రావాలని మనసారా కోరుకుంటున్నానన్నారు.ఎన్నికల్లో పార్టీకొకరు నిలబడుతరు. ఎట్లయిన 30వ తారీఖున ఓట్లు పడుతయ్. 3 తారీఖున లెక్కబడుతరు. ఆడికి దుకాణం అయిపోతది. ఇది జనరల్‌గా మనకు తెలిసిన లెక్క. అసలు లెక్క అది కాదు. ఎన్నిక వస్తే ఏం జరగాలంటే.. నిలబడ్డ వ్యక్తి గుణం, గణం చూడాల్సిందే. ఎలాంటి వ్యక్తి ? ఏం చేస్తడో చూడాలి. ముఖ్యంగా అభ్యర్థుల వెనుక పార్టీల చరిత్రను చూడాలి. ఆ పార్టీల నడవడిక, దృక్పథాన్ని పరిశీలించాలి. రాష్ట్ర ఆర్థిక స్థితి గురించి వాళ్ల అవగాహన ఏంది. వాళ్లకు రాష్ట్రాన్ని అప్పగిస్తే ఎటు తీసుకుపోతరు? ఈ విషయంపై ప్రతి గ్రామంలో చర్చ జరిగితే అది నిజమైన ప్రజాస్వామ్యం. అప్పుడు తెలివితోని ఓటు వేసినట్లవుతుంది. తప్పకుండా తెలివికల్ల ప్రభుత్వం వస్తుందన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు నేను చెప్పే నాలుగు మాటలను గ్రామాల్లో చర్చ పెట్టాలి. నిజానిజాలు తేల్చాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల దగ్గర ఉండే ఒకేఒక వజ్రాయుధం ఓటు. అది సామాన్యమైటువంటిది కాదు. ఆషామాషీగా అలవోకగా.. మా చిన్నాయన చెప్పిండు.. బామ్మర్ది చెప్పిండని ఓటు వేయాల్సింది కాదు. సొంత విచక్షణతో ఓటుహక్కును వినియోగించాలి. ఐదుసంవత్సరాలు రాష్ట్రం తలరాతను, తద్వారా మనందరి తలరాతను ఓటు మారుస్తుంది. చైతన్యం లేని ప్రజలను చైతన్యవంతం చేయాలి. చైతన్యం ఉన్న యువత వాస్తవాలపై చర్చ పెట్టాలి. అప్పుడు నిజమైన ప్రజాస్వామిక పరిణితి వచ్చే అవకాశం ఉంటుంది. మేలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చరిత్ర మీ అందరి కండ్ల ముందే ఉన్నది. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ రాష్ట్ర సాధన, ప్రజల హక్కుల కోసం. పని చేస్తున్నది కూడా తెలంగాణ కోసమే. కాంగ్రెస్ చరిత్ర కండ్ల ముందున్నది. బీఆర్ఎస్ మీ ఆశీర్వాదంతో పదేళ్లుగా అధికారంలోకి ఉన్నది. అంతకు ముందు కాంగ్రెస్ 50 సంవత్సరాలు అధికారంలో ఉంది. 50 సంవత్సరాల కాలంలో వాళ్లు ఏం చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ నడక ఏంది? అనేదానిపై చర్చించాలి. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం. కాంగ్రెస్ చరిత్రనేమో ఉన్న తెలంగాణను ముంచింది. మన తెలంగాణ మనకే ఉండే. దాన్ని జబర్దస్తగా తీసుకుపోయి తెలంగాణ ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా ఆంధ్రాలో కలిపి 58 ఏళ్లు ఏడిపించారు. 1969 సంవత్సంలో పిట్టల్లా 400 మందిని కాల్చి చంపారు. 2001 మనందరం కలిసి మొదలుపెడితే 2004లో మనతో పొత్తు పెట్టుకుంటమని ముందుకువచ్చారు. తెలంగాణ ఇస్తమని మాట ఇచ్చారు. మరి 2004లో పొత్తుతో ఇక్కడ, ఢిల్లీలో అధికారం వచ్చింది. 2005, 2006లో తెలంగాణ ఇవ్వాల్సి ఉన్నా.. ఇవ్వకుండా ధోఖా చేసింది మనం మొండిగా కొట్లాడం. రాజీపడలేదని అన్నారు. ఎట్లన్న మూవ్‌మెంట్‌ను కిందమీద చేయాలని చూశారు. ఎమ్మెల్యేలను కొనాలని చూశారు. టీఆర్ఎస్ పార్టీని చీల్చాలని చూశారు. చాలా కుట్రలు చేశారు. చివరకు నాకు తిక్కరేగి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ వచ్చుడో ఏదే ఒకటి తేలాలని ఆమరణ దీక్షకు దిగితే.. ప్రజలు ఉప్పెలా ఉద్యమాలు చేస్తే.. 33 పార్టీలు మద్దతు లేఖలు ఇచ్చిన తర్వాత దిక్కులేదురా అని తెలంగాణ ఇచ్చేందుకు ముందువచ్చారు. ఇది మీ కండ్ల ముందే జరిగిన చరిత్ర. నేను భారతం, రామయణం చెబుతలేను. ఇవాళ పదేళ్లయ్యింది తెలంగాణ వచ్చి. మీ ఆశీర్వాదంతో ప్రభుత్వం నడుస్తున్నది. మనం ఓ మార్గం వేసుకున్నాం. తెలంగాణ వచ్చిన నాడు.. రాక ముందు.. పదేళ్లకు ముందు ఎలా ఉందో ఆలోచన చేయాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో తీరం

# దాటిన తుపాను



తెలంగాణ వీణ, విశాఖపట్నం, వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం శుక్రవారం తుపానుగా బలపడిరది. శుక్రవారం రాత్రి బంగ్లాదేశ్ తీరంలో ఖేపుపరాకు సమీపంలో తు పాను తీరం దాటిందని వాతావరణ కేంద్రం అధి కారులు పేర్కొన్నారు. శనివారానికి ఈ తుపాను బ లహీనపడుతుందన్నారు. నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలో ఉన్న ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 3.1 కి.మీల ఎత్తు వరకు విస్తరించి ఉందన్నారు. దక్షిణ అండమాన్ వద్ద సముద్రం లో మరో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండగా.. వీటి ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే అయిదు రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు.

## జగన్ సంక్షేమ పథకాలు చూసి ప్రతిపక్ష నేతలు తలదించుకోవాలి

**కారుమూరి నాగేశ్వరరావు**



తెలంగాణ వీణ, అమరావతి : పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభకు మంత్రులు జోగి రమేష్, చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, మేరుగ నాగార్జున, కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీలు నందిగాం సురేష్, సినీ నటుడు ఆలీ, శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషెన్ రాజు, తదితరులు పాల్గొన్నారు. జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ప్రతిపక్ష నేతలు తలదించుకోవాలని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. కులాలు, మతాలు చూడకుండా ప్రతి ఒక్కరికీ సమ న్యాయం చేస్తున్న ఒకే ఒక్క నాయకుడు జగన్ అంటూ ఆయన పేర్కొన్నారు. పేదవాడికి జబ్బు చేస్తే ఆదుకోవాలని చంద్రబాబు ఎప్పుడు ఆలో చించలేదని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ విమర్శించారు. పేదవాడికి చదువు, వైద్యం అందించిన ఘనత వైఎస్‌కు దక్కుతుందన్నారు. అబద్ధం %--% నిజానికి మధ్య యుద్ధంలో నిజాన్ని గెలిపించాలన్నారు. పేద విద్యార్థుల చదువు ఆగకూడదు, పేదలకు వైద్యం అందక చనిపోకుడదు అని ఆలోచించిన వ్యక్తి జగన్ అని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. టీడీపీ, జనసేన కలసి మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని పని చేసే వ్యక్తి జగన్ అని.. తన సామాజిక వర్గానికి మాత్రమే న్యాయం చేయాలని చూసే వ్యక్తి చంద్రబాబు అని ఎంపీ నందిగాం సురేష్ పేర్కొన్నారు. పేదలను చులకన చేసి చిన్న చూపు చూసిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. రాష్ట్ర సంపద దోచిన వ్యక్తి చంద్రబాబు.. అదే రాష్ట్ర సంపద పేదల ఖాతాలో వేసిన వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యానించారు. సామాజిక సాధికారిత అంటే గతంలో పార్టీలకు నినాదం , కానీ సాధికారితను జగన్ ఒక విధానంగా మార్చారని శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు పేర్కొన్నారు. అన్ని వర్గాలను అభివృద్ధి చేయాలనే తపన జగన్‌లో ఉందన్న ఆయన.. బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులకు రాజకీయంగా అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.

## చంద్రబాబు బీసీలను 14 ఏళ్లు మోసం చేశారు

**మంత్రి ఆదిమూలపు సురేష్ విమర్శలు**



తెలంగాణ వీణ, అమరావతి : కర్నూలు జిల్లా పత్తికొండలో సామాజిక సాధికారక బస్సు యాత్రలో ఉపముఖ్యమంత్రి అంజద్ భాష , మంత్రులు ఆది మూలపు సురేష్, గుమ్మనూరు జయరాంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మీడియా సమావేశంలో మా ట్లాడారు. అందరిని నమ్మించి మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని మంత్రి ఆదిమూలపు సురేష్ విమర్శించారు. బాబు వస్తే జాబు వస్తదని విద్యార్థు లను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అంటూ మండిపడ్డారు. చంద్రబాబు బీసీలను 14 ఏళ్లు మోసం చేసాడని అన్నారు. సామాజిక సాధికారిక విధానాన్ని సీఎం జగన్ నిరూపించారని డిప్యూటీ సీఎం అంజద్ భాష అన్నారు. సీఎం జగన్ మంత్రివర్గంలో 80 శాతం ఎస్టీ, ఎస్సీ, బీసీ వర్గాలకు ఇచ్చారని తెలిపారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ మైనారిటీలు 14 ఏళ్లుగా చంద్రబాబుకు గుర్తుకు రాలేదని.. ఒక ఓటర్‌గా మాత్రం గుర్తుకు వస్తున్నారని మండిపడ్డారు. ప్రతిప క్షాలు గుంపులుగా వస్తాయి%ా% సింహం జగన్ సింగిల్‌గా వస్తారన్నారు. జగన్ దేవుణ్ణి, రాష్ట్ర ప్రజలను నమ్ముకున్నారన్నారు. పత్తికొండ నియోజకవర్గం అంటే జగన్మో హన్ రెడ్డికి అత్యంత ఇష్టమని.. మొట్టమొదటిసారి మహిళ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీదేవినే ప్రకటించారని చెప్పారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీలకు పెద్దపీట వేసిన వ్యక్తి జగన్ అని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. టీడీపీ, కాంగ్రెస్ గత 40 ఏళ్లుగా మర్రిచెట్టు లాగా ఉండేవాళ్లు, ఇప్పుడు మర్రి చెట్టు కింద తులసిచెట్టులా వచ్చారని ఆయన పేర్కొన్నారు. చిన్న పల్లె నుంచి వచ్చిన నాకు మంత్రి పదవి ఇచ్చి సీఎం జగన్ నా తలరాత మార్చారంటూ మంత్రి జయరాం గుర్తు చేసుకున్నారు. కర్నూలు జిల్లాలో 14 నియోజకవర్గాలలో గెలిపిస్తామని సీఎం జగన్‌కు హామీ ఇస్తున్నామని మంత్రి వెల్లడి రచారు.

# ఎపిలో అరాచక, అక్రమ పాలన

**ఇసుక దందాలతో నేరుగా జగన్‌కు ముడుపులు**

**అక్రమాలను ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు**

**ఎస్సీ,ఎస్టీలపై కూడా దాడులతో బెదరింపులు**

**బురిలంక రేవు వద్ద ఇసుక తవ్వకాలను పరిశీలించిన బిజెపి,జనసేన**

**ప్రభుత్వ తీరును ఎండగట్టాలని పురందేశ్వరి పిలుపు**



తెలంగాణ వీణ, కాకినాడ : ఏపీలో నేడు అరాచక పాలన సాగుతోందని బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. శనివారం నాడు బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో విద్వేషపూరిత పాలనను నేడు మనమంతా చూస్తున్నాం. చాలా ప్రాంతాల్లో వైసీపీ నాయకులు ఇసుకను దోచుకుంటూ.. కోట్లు కూడేసుకుంటున్నారు. ఎవరైనా ఇసుక అక్రమాలపై ప్రశ్నిస్తే.. సమాధానం మాత్రం చెప్పరు. అడిగిన వారిపై వ్యక్తిగత దూషణలు చేస్తూ.. వారిపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడుతున్నారు. వైసీపీ ప్లెక్సీ చింపారని హోంమంత్రి నియోజకవర్గంలోనే ఒక ఎస్సీ యువకుడు పురుగుల మందు తాగి చనిపోయాడు. నా ఎస్సీ, నా ఎస్టీ అని చెప్పుకునే జగన్ ఆ కుటుంబానికి ఏమి న్యాయం చేశారని ప్రశ్నిస్తున్నా. సామాజిక న్యాయం పేరుతో బస్సు యాత్ర ప్రచార ఆర్భాటమే. చనిపోయిన యువకుడి కుటుంబానికి సామాజిక న్యాయం ఏం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను, మోదీ చేసిన మేలును ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి. గ్రామగ్రామాన ఉన్న బీజేపీ నాయకులు ప్రజల్లోకి వెళ్లి ఈ అంశాలను వివరించాలని పురంధరేశ్వరి తెలిపారు. అడ్డగోలుగా ఇసుక దందా సాగుతోందని పురందేశ్వరి ఆరోపించారు. తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం బురిలంక రేవు వద్ద ఇసుక తవ్వకాలను బీజేపీ, జనసేన నేతలతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి నర్సరీ రైతులు ఇసుక అక్రమాలను ఇరు పార్టీల నేతలకు వివరించారు. దశాబ్దాలుగా ఇలాంటి ఇసుక దందా చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికైనా చెప్తే చంపేస్తాం, కాల్చిపారేస్తాం అనేలా బెదిరిస్తున్నారని వాపోయారు. బుర్రలంకలో ఇసుక ర్యాంపుల్లో అక్రమంగా తవ్వకాలు జరు గుతున్నాయని ప్రశ్నిస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యక్తిగత దూషణ లకు దిగుతున్నారని పురందేశ్వరి మండిపడ్డారు. నాలుగు ఐదు కిలో మీటర్ల మేర లారీలు క్యూ లైన్‌లో ప్రమాదకరంగా ఉన్నాయని ఆరోపిం చారు. వైసీపీ ఆగడాలకు కడియం నర్సరీ రైతులు ఇబ్బందులు పడుతున్నా రని మండిపడ్డారు. పర్యావరణ నిబంధనల ప్రకారం మిషనరీతో తవ్వకాలు జరుగుతున్నాయని నివల్ల ధవళేశ్వరం బ్యారేజ్ తో పాటు పర్యావరణానికి ముప్పు ఉందన్నారు. కంపెనీ పేరు లేకుండా బిల్స్ ఉన్నాయని, ఢల్లీలో ఉన్న వారి పేరుతో ఇక్కడ తవ్వకాలు ఇల్లీగల్ గా జరుగుతున్నాయని ఆరో పించారు. ఆంధ్రాలో ఇసుక సరఫరా దోచుకో దాచుకో అన్న చందాన జరుగుతోందని మండిపడ్డారు. జేపీ సంస్థ ముసుగులో అడ్డగోలుగా ఇసుక దందా సాగిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడీలో వచ్చే సొమ్మంతా తాడేపల్లికే వెళ్తోందన్నారు. నదీ గర్భంలో యంత్రాలతో తవ్వకాలు చేయొద్దన్న హరిత ట్రైబ్యునల్ ఆదేశా లను ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు మే నెలతో పూర్తి అయ్యాయి. నేటికీ ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు కొనసాగుతుండడం వైసీపీ ప్రభుత్వ దోపిడీకి అద్దం పడు తోందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతిపై మేము మాట్లాడితే మాపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారన్నారు. రుజువులతో మేము మాట్లాడితే ప్రభుత్వం సమాధానం చెప్పటం లేదన్నారు. జేపీ కంపెనీకి అనుమతి పూర్తయిందని పురందేశ్వరి అన్నారు. రూ.48 కోట్లకు ఇక్కడ ఇసుక అక్రమ తవ్వకాలు జరిపేందుకు ఒప్పందం కుదుర్చుకున్నార న్నారు. పర్మిట్లపై ఎవరి సంతకం లేదన్నారు. ఒకొక్క లారీకి 30 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇసుక అక్రమ తవ్వకాలపై సమాధానం చెప్పాలని పురందేశ్వరి తెలిపారు. కడియం మండలం బుర్రిలంకలో ఇసుక మాఫియాను ప్రజల్లోకి తీసుకువె ళ్ళేందుకు జనసేనతో కలిసి ర్యాంపును పరిశీలించామని పురందేశ్వరి పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతిపై మేము మాట్లాడితే మాపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారన్నారు. రుజువులతో మేము మాట్లాడితే ప్రభుత్వం సమాధానం చెప్పటం లేదన్నారు. జేపీ కంపెనీకి అనుమతి పూర్తయిందని పురందేశ్వరి అన్నారు. రూ.48 కోట్లకు ఇక్కడ ఇసుక అక్రమ తవ్వకాలు జరిపేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. పర్మిట్లపై ఎవరి సంతకం లేదన్నారు. ఒకొక్క లారీకి 30 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇసుక అక్రమ తవ్వకాలపై సమాధానం చెప్పానని పురందేశ్వరి తెలిపారు.

## ప్రజల వద్దకే పోలింగ్ బూత్ వచ్చేలా చేయాలి

**సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ**



తెలంగాణ వీణ, అమరావతి : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువను వివరించేందుకు విజయ వాడలో జరిగిన యువ ఓటర్ చైతన్య వేదిక కార్యక్రమానికి సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారా యణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్రప్ర దేశ్‌లో ఉత్తమ కాలేజీ పీఎస్సీఎంఆర్ కాలేజ్.. అందుకే ఇక్కడి నుండే ఈ ప్రోగ్రాం మెదలుపె ట్టానని జేడీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. 5 ఏళ్ళకి ఒకసారి ఓటు వేయడం ప్రజాస్వామ్యం అనుకుంటున్నాం కానీ అది కాదు ప్రజాస్వామ్య మన్నారు. పాలిటిక్స్ చాలా మంది దూరంగా ఉంటున్నారని.. మనకి సంబంధం లేదు అనుకున్న వాటి వలెనే ఎక్కువ నష్టం కలుగుతుందన్నారు. రాజకీయాలు ఉంటున్నాయి కానీ అందులో ప్రజలు ఉండటం లేదన్నారు. యువతరంలో ప్రజాస్వామ్యం, రాజకీయ పాత్ర గురించి తెలుసుకోవాలన్నారు. యువత చాలా మంది రాజకీయ నాయకులు అవుతామని ఎవరు చెప్పడం లేదని.. రాజకీయ పరిస్థితి అలా తయారయింద న్నారు. గ్రామాలలో కూడా ప్రజలు సొంత నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదు.. ఎవరో అమలు చేసిన స్కీమ్స్‌పై ఇక్కడ నిర్ణయం ఉంటుందన్నారు. భారతదేశంలో 56శాతం ఆస్తులు 10 మంది దగ్గర ఉన్నాయన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజలు కట్టే పన్నుతో ఆధారపడి ఉన్నారని జేడీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. భారతదే శంలో ఓటింగ్ శాతం పెరగాలన్న ఆయన.. కేవలం డబ్బున్న వాళ్లే రాజకీయంలోకి రావాలా అనేది యువత ఆలోచన చేయాలన్నారు. దేశంలో మార్పు రావాలి అంటే యువతరంతో సాధ్యం అవుతుందని.. సుమారు 70శాతం మంది యువత దేశంలో ఉన్నారన్నారు. దేశంలో ఉద్యోగ అవకాశాలు పెరిగితే డెమోక్రసి పెరుగు తుందన్నారు. రాబోయే 16ఏళ్ళు భారతదేశానికి యువత కీలకమన్నారు. జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ''భా రతదేశ ప్రగతికి యువత మనసులో బలంగా అనుకో వాలి. బలమైన యువత 100 మంది ఉన్నా చాలు దేశాన్ని మార్చవచ్చు అని వివేకానంద అన్నారు.డబ్బు ఉంటేనే మనం ముందుకు పోతాం అనే ఆలోచన యువత మానుకోవాలి. ఇంజినీరింగ్ విద్యార్థులం మేము.. మాకు డెమోక్రసి అవసరం లేదు అనుకోకండి. చాలా దేశాలు ఓటు హక్కు కోసం పోరాటం చేయాలిసి వచ్చింది. కానీ భారతదేశంలో ఓటు హక్కు రావడం సులభం కాబట్టి ఓటు హక్కును అందరూ వినియోగించు కోవాలి. 18 ఏళ్ళు వచ్చిన వారు అందరూ ఓటు నమోదు చేసుకోవాలి అని విజ్ఞప్తి చేస్తున్నా.. దేశంలో లాస్ట్ ఎన్నికలో 67%ఓటు పర్సెంట్ వచ్చింది ఇంకా 33%ఓటు వేయలేదు అంటే దాని ప్రభావం దేశ అభివృద్ధి మీద ప్రభావం ఉంటుంది. నాయకులు ఎన్నుకుంటే అది చేస్తా, ఇది చేస్తా అనే వాళ్లని కాదు ఇప్పటి వరకు ఏం చేసారో చూసి ఓటు వేయాలి. ఓటింగ్ శాతం పెరిగితే ఓటు బ్యాంకు రాజకీయం తగ్గుతుంది. నా ఒక్క ఓటు వలన ఏం మారుతుంది అని అనుకోవద్దు.. కావాలని ఎన్నికల ఓటింగ్ అప్పుడు టివిలలో కొత్త ప్రోగ్రామ్స్ పెడుతున్నారు దాని వలన ఓటు వేయడానికి ఏం పోతాం లే అని యువత అనుకుంటున్నారు.. గతంలో చాలా రాష్టాలలో మావోయిస్టు వలన ఓటింగ్ శాతం తగ్గుతుంది.గన్ వలెనే ప్రజాస్వామ్యం వస్తుంది.అని ప్రజలకి పిలుపు ఇచ్చే వాళ్ళు.. మహారాష్ట్ర లో నేను వర్క్ చేసే సమయంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా చేశాను. ప్రజలు ఏ ప్రాంతాలలో ఉంటే అక్కడ నుండే ఓటు వేసేలా ప్రతిపాదన వచ్చిన రాజకీయ నాయకులు అడ్డుకున్నారు.'' అని ఆయన చెప్పారు. టెక్నాలజీ పెరిగింది కాబట్టి దేశంలో ఎక్కడ నుండి అయినా ఓటు వేసే విధంగా మార్పులు చేయాలి అలా చేస్తేనే ఓటింగ్ శాతం పెరుగుతుందని జేడీ లక్ష్మీనారా యణ వెల్లడిరచారు. ఈవీఎం మిషన్స్ మీద అసత్య ప్రచారం జరుగుతుంది.. ఏ బటన్ నొక్కినా ఒకే పార్టీకి ఓటు పడుతుంది అని ప్రచారం వల్ల ఓటింగ్ శాతం తగ్గ డానికి కారణమన్నారు. ప్రజల్లో ఈవీఎం మిషన్స్ మీద అవగాహన పెంచే విధంగా కార్యక్రమాలు చేయాల న్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా ఓటింగ్ శాతం పెరగాలి అని అనుకోవడం లేదు దానికి కారణం తన వర్గ ఓట్ బ్యాంకు కోసమేనని ఆయన తెలిపారు. పోలింగ్ శాతం పెరిగితేనే రాజకీయ నాయకులు బాగా పని చేస్తా రన్నారు. తెలంగాణ ఎన్నికల్లో రాజకీయ నాయకులు పగలు ఒక పార్టీ,రాత్రికి ఒక పార్టీకి మారుతున్నారని.. పార్టీలు మారిన అదే నాయకులు పదవులు పొందుతు న్నారన్నారు. ప్రజల వద్దకే పోలింగ్ బూత్ వచ్చేలా చేయా లన్నారు. మొబైల్ ఓటింగ్ వల్ల ఓటింగ్ శాతం పెరుగు తుందన్నారు. రాజకీయ నాయకులు ఒకే వేదిక మీద చర్చలు చేసే విధంగా మార్పులు రావాలన్నారు. బడ్జెట్ పాలిటిక్స్ గురించి యువత ఆలోచన చేయాలని, డబ్బు ఉంటేనే రాజకీయం అనుకోవద్దని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ స్పష్టం చేశారు.

## తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోంది

**ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు**

తెలంగాణ వీణ, అమరావతి : ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రచారంలో ఏపీ, మహారాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు. భట్టి విక్రమార్క ప్రచారంలో ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు తెలిపారు. ఏపీ బోర్డర్ నియోజకవర్గం కాబట్టి మేం మధిరలో ప్రచారానికి వచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ సీఎం కేసీఆర్ క్రెడిబులిటీ కోల్పోయారని.. ఇంటికో ఉద్యోగం అని హామీ ఇచ్చిన కేసీఆర్.. తన ఇంటిలో ఉన్న వారికే ఉద్యోగాలిచ్చుకున్నారని విమర్శించారు. కీలక పదవులు కేసీఆర్ ఇంట్లోనే ఉన్నాయన్నారు. కేసీఆర్ ఇక పేలని తుపాకినే.. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటు న్నారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ.. కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతికి పాల్పడ్డారని ఏఐసీసీ అబ్జర్వర్, మహారాష్ట్ర మాజీ మంత్రి గౌడ పేర్కొన్నారు. ప్రజల్లో ఉండే నేతలకే కాంగ్రెస్ టిక్కెట్లు కేటాయించింద న్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మంచి జోష్ లో ఉందని ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ అన్నారు. మహిళలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు చాలా బలంగా కోరుకుంటున్నారని పద్మశ్రీ చెప్పారు.

## జనసేన, టీడీపీ సారధ్యంలో 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది'.

**రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై రెండ్రోజులపాటు ఆందోళన**

**ట్విట్టర్ వేదికగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు**


తెలంగాణ వీణ, అమరావతి : తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీలు ఐక్యంగా ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం అవుతున్నాయి. అందులో భాగంగా టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి పోరాటానికి దిగాయి. తొలిగా రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై శని, ఆదివారాల్లో రెండ్రో జులపాటు ఆందోళన చేపట్టాలని నిర్ణయించాయి.. ఇందులో భాగంగా ధ్వంసమైన రోడ్ల వద్దకు వెళ్లి నిరసనలు తెలపడం, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించడం, అధికారులకు రోడ్ల దుస్థితిపై వినతి పత్రాలు అందించాలని ఉభయపార్టీలు నిర్ణయించాయి. 18,19 తేదీలలో రోడ్ల దుస్థితిపై ఆందోళ నలు చేపట్టనున్న టీడీపీ - జనసేన జేఏసీ.. 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. రెండు పార్టీల శ్రేణులు ఐకమత్యంతో కలిసి పనిచేసేలా ఉమ్మడి ఆందోళనలకు నాయకత్వాలు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రజా సమస్యలపై ఉమ్మడిగా కదిలితే ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని ఈ ఆలోచన చేశామని, వరుస క్రమంలో వివిధ సమస్యలపై ఆందోళనలు చేపడతామని ఆయా పార్టీల వర్గాలు తెలిపాయి. గుంతలు పడ్డ రోడ్లు.. ప్రభుత్వ నిర్లక్ష్యం.. ప్రజలు పడుతోన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ సోషల్ మీడియా క్యాంపెయిన్ కూడా చేయాలని నిర్ణయించారు.. చ%Gబఅష్ట్రశ్రీaRajవaఎAూ, చెబెష్ట్రవAూనa్వంజీఏస్త్రaఅ% హ్యాష్ ట్యాగులతో సోషల్ మీడియా వేదికగా టీడీపీ - జనసేన ప్రచారం చేయనుంది.. కాగా, ఇప్పటికే రాష్ట్రస్థాయి ఉమ్మడి సమావేశాలతో పాటు.. నియోజకవర్గాల స్థాయిలోనూ టీడీపీ-జనసేన పార్టీలు ఉమ్మడి సమావేశాలు నిర్వహించి ప్రజాపోరాటాలపై నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ' కార్యక్రమాల గురించి పోస్ట్ చేశారు. జనసేన, టీడీపీ పార్టీల ఉమ్మడి సారథ్యంలో 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ' కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడిరచారు. ట్విట్టర్ పోస్ట్‌లో 'జనసేన, టీడీపీ నేతలు కార్య కర్తల్లారా! గుంతల రోడ్లతో ఎన్నాళ్లు మనకు ఈ పాట్లు? అందుకే 2023 నవంబర్ 18, 19 తేదీలలో రోడ్లపైకి రండి.' అని పవన్ పేర్కొన్నారు.




## గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది

**కార్టూన్ పోస్ట్ చేసిన పవన్ కళ్యాణ్**

తెలంగాణ వీణ, అమరావతి : గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్టూన్‌ను ఎక్స్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోస్టు చేశారు. ఏపీలో అధ్వానంగా ఉన్న రోడ్లపై తెలుగుదేశం ` జనసేన పార్టీలు రెండు కలిసి 'గుంతల ఆంధప్రదేశ్‌కు దారేది' పేరుతో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చాయి. ఈ మేరకు ఓ కార్టూన్‌ను పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు. బస్సు, ఇతర వాహనదారులు గుంతల్లో పడి పైకి ఎగురుతున్నట్లుగా వ్యంగ్యంగా ఈ చిత్రం ఉంది. జనసేన, టీడీపీ నేతలు, కార్యకర్తలారా గుంతల రోడ్లతో ఎన్నాళ్లు మనకు ఈ పాట్లు అని ఎక్స్‌లో పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు.





## హెచ్.బీ కాలనీ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం...



తెలంగాణవీణ, కాప్రా : కాప్రా హెచ్.బీ కాలనీ డివిజన్ కైలాసగిరి కాలనీలో ఉప్పల్ కార్పోరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు . నిత్యం ప్రజల్లో ఉండే కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డికి గెలిపించాలని కొరారు . కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ, డివిజన్ సమస్యల పరిష్కారానికి అధికార పార్టీ నేతలు ఎలా ఫెయిల్ అయ్యారో వివరించారు. కార్యక్రమంలో సిపిఐ ,తెలుగుదేశం ,జనసేన పార్టీలు మద్దతుగా ప్రచారం చేసినారు.కార్యక్రమంలో శ్రీనివాస్ , ఉదయ్ కిరణ్, దామోదర్ రెడ్డి , యాదగిరి , సాంబ, అమర్ , మల్లికార్జున్ , గోపాల్ గౌడ్ , ధర్మేంద్ర , సత్య ,చిన్న ,వంశీ నాయకులు పాల్గొన్నారు..

## ఎన్నికల వేళ తనిఖీలు ముమ్మరం

**హైదరాబాద్ శివార్లలో 6కోట్ల నగదు పట్టివేత**



తెలంగాణ వీణ, హైదరాబాద్ : ఎన్నికల వేళ తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడుతోంది. నగర శివార్లలో చేపట్టిన తనిఖీల్లో పెద్ద ఎత్తున నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ ప్రకియలో భాగంగా పోలీసులు నగరంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా నగదును పట్టుకున్నారు. సుమారు 6.5 కోట్లు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బండ్లగూడ అప్పా జంక్షన్ వద్ద అధికారులు డబ్బులు పట్టుకున్నారు. ఆరు కార్లలో డబ్బులు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఖమ్మం జిల్లాకు చెందిన నేతకు సంబంధించిన నగదుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈక్రమంలో తెలంగాణ ఎన్నికల వేళ భారీగా నగదు పట్టుబడుతోంది. ముమ్మర తనిఖీలు నిర్వహిస్తోన్న పోలీసులు సరైన పత్రాలు లేకుండా సొమ్ము తరలిస్తే సీజ్ చేస్తున్నారు. తాజాగా, హైదరాబాద్ ఓఆర్ఆర్ అప్పా కూడలి వద్ద నిర్వహించిన సోదాల్లో 6 కార్లలో రూ.6 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు చూపించకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ నేతదిగా పోలీసులు అనుమానిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మరోవైపు, విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్న అధికార, ప్రతిపక్ష నేతల వాహనాలను సైతం చెక్ చేస్తున్నారు. కేంద్ర బలగాల సమన్వయంతో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తూ సరైన పత్రాలు లేని నగదు, బంగారం సీజ్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ రూ.500 కోట్లకు పైగా విలువైన నగదు, బంగారం సీజ్ చేసినట్లు తెలుస్తోంది.

## మల్కాజిగిరిలో జోరుగా బీజేపీ ప్రచారం...

**విస్తృతంగా రోడ్ షోలు...ఇంటింటి ప్రచారాలు**
**ప్రచారంలో పాల్గొన్న సినీనటీ కుష్బూ**



తెలంగాణవీణ, మల్కాజిగిరి ; మల్కాజిగిరి నియోజకవర్గంలో బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తోంది. రోడ్డు షోలు, బస్తీల్లో ప్రచారాలతో హోరెత్తిస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలంటూ పార్టీ నేతలతో ప్రచారాన్ని జోరుగా సాగిస్తోంది. యాప్రాల్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్డు షోలో సినీ నటి కుష్బూ, నేరేడ్ మెట్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సినీ నటి జీవిత లు పాల్గొని పార్టీ అభ్యర్థి ఎన్. రామచంద్రరావును బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. శనివారం మౌలాలీ డివిజన్ లో పార్టీ అభ్యర్థితో పాటు కార్పొరేటర్ గున్నాల సునీతయాదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఎంజేకాలనీ,మౌలాలీ , గాయిత్రీనగర్ కాలనీలో గడపగడపకు ప్రచారం నిర్వహించి బీజేపీని గెలిపించాలని



### కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగ మేనిఫెస్టోలు తెచ్చి

## ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు

**: రావుల శ్రీధర్ రెడ్డి**




తెలంగాణ వీణ, కాప్రా: ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి సైనిక్ పురిలోని బండారి లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయంలో మీర్పేట్ హెచ్.బీ.కాలనీ, మల్లాపూర్ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డిల, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావనిమణిపాల్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిన్న విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడేది కాదన్నారు. యూత్ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్ అన్నారు వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కొండమీద కోతిని ఇస్తాను అన్నట్టు ఉందన్నారు. ఆరు హామీలు అని ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి అమెరికాలో మూడు గంటలు కరెంట్ చాలంటాడు, మళ్లీ ఇక్కడికి వచ్చి 5 గంటలు చాలు అంటాడు, ఇదంతా ప్రజలను, ఓటర్లను మభ్యపెట్టి ఓట్ల కోసం ఎగబడుతున్నారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో చతుర్విప్లవం నడుస్తోందన్నారు. కాళేశ్వరంతో పాటు పలు ప్రాజెక్టులపై కేసులు వేశారన్నారు. జూటా మాటలు చెప్పే పార్టీలను ప్రజలు నమ్మొద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పారిశ్రామిక వాడలకు పవర్ హాలిడేలు ఇచ్చారన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 24 గంటలు విద్యుత్ ఇస్తుండటంతో పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు అందరూ బాగుపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగ్లీష్ మీడియంపై మాట్లాడుతున్నారని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులకోసం ఇంగ్లీష్ మీడియం క్లాసులు పెట్టాలని ఎద్దేవా చేశారు. పేద ప్రజలకోసం బీఆర్ఎస్ పార్టీ 15 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అందిస్తుందన్నారు. హిందూ దేవాలయాల గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. హిందూ దేవాలయాలకు, పండగలకు ప్రభుత్వం నుండి కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. గంగా, జమున, తహజీబ్ తెలంగాణలో అమలులో ఉందన్నారు. వైద్యరంగంలో కేసీఆర్ ఓ కమిట్మెంట్ తో పనిచేస్తున్నారని, బస్తీదవాఖానలు పెట్టి అన్నిరకాల ఆరోగ్య సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.మెట్రో గురించి మాట్లాడుతున్నారని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో మెట్రో విస్తరించిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, మెట్రో, విద్య, వైద్యం, విద్యుత్ ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ చేయడానికి ఇంకా ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగ మేనిఫెస్టోలు తెచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను కాఫీ కొడుతున్నాయని హేళన చేశారు. కేసీఆర్ భీమా ప్రతీ ఇంటికి ధీమా అని కొనియాడారు. వాస్తవాలు గమనించి రాష్ట్రాన్ని ఎవరు అభివృద్ధి చేశారో, ఎవరు ప్రజలకోసం పనిచేశారో వారికే ప్రజలు పట్టం కట్టాలని కోరారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని రావుల శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.

## ముధోల్ నియోజకవర్గంలో బీజేపీని గెలిపించండి

**ముధోల్ లో దత్తత తీసుకుంటాను**
**బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం వేర్వేరు కాదు**
**మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల బతుకులు దుర్భరమే**
**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**




తెలంగాణ వీణ, హైదరాబాద్ : రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం వేర్వేరు కాదని.. అవన్నీ ఒకటేననీ.. ఆ కూటమి తెలంగాణలో మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల బతుకులు దుర్భరమవుతాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆరోపించారు.ముధోల్ నియోజకవర్గంలో బీజేపీను గెలిపిస్తే.. దత్తత తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అవినీతికి పాల్పడుతుందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి ఎక్కువ అయిపోయిందని అన్నారు. నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలో బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. స్థానిక అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. యువతకు ఆవేశం ఉండాలని.. ఓటును ఆలోచించి వేయాలని సూచించారు. బీజేపీ భైంసాను మైసాగా మార్చే ప్రయత్నం చేస్తుంటే, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి మతవిద్వేశాలు రెచ్చగొడుతూ తెలంగాణ రాష్ట్రాన్నే భైంసా ప్రాంతంగా మార్చాలని కుట్ర చేస్తున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. ముధోల్?కు రైల్వే లైన్ తీసుకువస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన నగదు మొత్తం కేంద్ర ప్రభుత్వ నిధులతోనేనని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ పాలనను ప్రోత్సహిస్తున్నాయని.. బీజేపీ దానికి వ్యతిరేకమని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని మళ్లీ గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధాని మోదీ మద్దతు ప్రకటించారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీకు పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ భయపడుతోందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసినందుకు తనని జైల్లో ఉంచారని గుర్తు చేశారు. కేసీఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాలేదని.. ప్రజలందరి పోరాటం వల్ల వచ్చిందని వెల్లడించారు. సీఎం కేసీఆర్ రూ.5 లక్షల కోట్లు అప్పులు చేశారని.. తల ఒక్కరి మీద సుమారు రూ.లక్షా ఇరవై వేలు అప్పు పెట్టారని బండి సంజయ్ అన్నారు. కేంద్రం నిధులు ఇస్తే.. ప్రచారం మాత్రం సీఎం కేసీఆర్ చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ 9 ఏళ్లల్లో అభివృద్ధి పనులు చేశామని కేసీఆర్ ఎక్కడైనా చెప్పారా అని నిలదీశారు. కేసీఆర్ చెప్పుకునేందుకు ఏమీ లేక కేవలం విపక్షాలను తిడుతున్నారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల విషయంలో కేసీఆర్ అన్యాయం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పరిస్థితి ఖతం అయిందని చెప్పారు. ముధోల్ నియోజకవర్గంలో బీజేపీను గెలిపిస్తే.. దత్తత తీసుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అవినీతి చేస్తారు. ముధోల్ నియోజకవర్గంలో బీజేపీని గెలిపించండి... దత్తత తీసుకుంటాను. ప్రజల పక్షాన పోరాటం చేసినందుకు నన్ను జైల్లో ఉంచారు. కేసీఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాలేదు.. ప్రజలందరి పోరాటం వల్ల వచ్చిందని అన్నారు. కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఆరు స్కీమ్‌లు, అరడజను ముఖ్యమంత్రులు ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్?లోకి వెళ్లిపోతారాని.. అలా వెళ్లకుండా ఉండగలరా అని ప్రశ్నించారు. దీనివల్ల కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసినా వృథా అవుతుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ అవినీతి పెరుగుపోతుందని మండిపడ్డారు.

### మల్కాజిగిరి బీఆర్ఎస్‌లో

## ఉద్యమకారుల సెగ....

**ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని తీర్మాణాలు ..**

తెలంగాణవీణ, మల్కాజిగిరి ; మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ఉద్యమకారులను పట్టించుకోవటం లేదనీ, ఉద్యమకారులను గుర్తించి నామినేటెడ్ పదవులతో పాటు , పలువురికీ కార్పొరేటర్ టికెట్లు కేటాయించాలనీ, ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతూ పలు తీర్మాణాలను ప్రవేశపెట్టారు. అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ఉద్యమకారులను పట్టించుకోవటం లేదన్నారు. ఈ మేరకు శనివారం నేరేడ్ మెట్ లోని అంబేద్కర్ భవన్ లో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉద్యమ నాయకులు గంగాధరి కృష్ణ. శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో గత 22 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రం కొరకు అహర్నిశలు కృషి చేస్తూ పోరాటంలో భాగంగా నేటి వరకు ఉద్యమ స్ఫూర్తితో అధిష్టానం ఏ పిలుపు ఇచ్చిన క్రమశిక్షణతో పని చేయడం జరిగిందన్నారు. అయితే గత ఎన్నికల్లో కనకారెడ్డి, మైనంపల్లి హనుమంతరావులకు టికెట్ కేటాయించిన ఉద్యమకారులు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరిగిందన్నారు. అయితే ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాజశేఖర్ రెడ్డికి పని చేయడానికి సిద్ధంగా ఉన్న ఇంతవరకు అభ్యర్థి మరి రాజశేఖర్ రెడ్డి ఏ ఒక్క ఉద్యమకారుర్ని కలువలేదని పరిస్థితిలో ఉన్నారనీ, అతని దగ్గర ఉన్న కొంతమంది నాయకులు ఏ యొక్క ఉద్యమకారుల్ని పరిచయం చేయకపోవడం బాధాకరమన్నారు. అందుకే ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేసి కొన్ని తీర్మానాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అందులో మల్కాజ్గిరి నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు చేయాలనీ,ఉద్యమకారులకు నామినేట్ పదవులను కేటాయించాలన్నారు. ఉద్యమకారులకు ఒకరిద్దరికి కార్పొరేటర్ టికెట్ కేటాయించాలని ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఆర్థిక సహాయం అందజేయాలని ఉద్యమకారులు తీర్మానించారు. కార్యక్రమంలో ఉద్యమకారులు గంగాధరి కృష్ణ ,శేఖర్ గౌడ్ ,కిష్టమూర్తి గౌడ్, గణేష్ ,కొత్త ఇంటి అశోక్,సిద్ధిరాములు ,కిష్ట గౌడ్ , ఖలీల్,భాగ్యనంద రావు,ఉస్మాన్ , గోపాల్, రామ్ లాల్, సైదులు, టీఎన్ రాజు, కరీం,శ్రీనివాస్ రెడ్డి, శంకర్ ,శ్రీనివాసయాదవ్, గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి,మల్లేష్,రామకృష్ణ గౌడ్,భక్తి నరసింహ ,సంతోష్ ,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు




## ప్రజా సేవ చేసే నాయకుడికి అవకాశం ఇవ్వండి

**మర్రి మమతా రెడ్డి**
**చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్స్ సభ్యులతో ప్రచారం లో పాల్గొన్న మర్రి మమతారెడ్డి**







తెలంగాణవీణ, మల్కాజిగిరి ;ప్రజా సేవ చేసే నాయకుడికి ఒకసారి అవకాశం ఇవ్వండంటూ మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతా రెడ్డి చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్స్ సభ్యులతో కలిసి ప్రచారం లో పాల్గొన్నారు. ప్రజల కోసం, ప్రజా సేవ చేసే నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డిని మీ బిడ్డగా ఆశీర్వదించి, ఒకసారి అవకాశం ఇవ్వాలని మల్కాజిగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి కోరారు. మల్కాజిగిరి చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మల్కాజిగిరి నుండి ఆనంద్ బాగ్ వరకు ఉన్న చికెన్ షాప్ లకు వెళ్లి కరపత్రాల పంపిణీ చేసి, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ అభివృద్ధితోపాటు, అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని, మరిన్ని సంక్షేమ పథకాల అమలుపరిచేందుకు రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి, బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి రాజు, విజయ్, అజయ్ గౌడ్, రాజేష్, యాప్రాల్ శ్రీనివాస రెడ్డి, సత్యనారాయణ, సుందర్, కన్నా యాదవ్, నరేందర్ రెడ్డి, సోయల్, ఇదాయత్, ఖాసీం భాయ్, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు. మల్కాజిగిరి డివిజన్ లో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తో కలిసి మర్రి రాజశేఖర్ రెడ్డి బస్తీల్లో పర్యటించి బీఆర్ఎస్ ను బారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు మర్రి రాజశేఖర్ రెడ్డికి మద్దతు ప్రకటించారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కే పద్మశాలీల మద్దతు

**తీర్మానం చేసిన సికింద్రాబాద్ పద్మశాలీ సంఘం**



తెలంగాణవీణ,సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గం లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు వివిధ వర్గాల నుంచి ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో శనివారం సికింద్రాబాద్ పద్మశాలి సంఘం పద్మారావు గౌడ్ కు ఎన్నికల్లో మద్దతును ప్రకటించింది. సికింద్రాబాద్ నియోజకవర్గం లోని ఆయిదు మునిసిపల్ డివిజన్ల పరిధులలో తమ అనుబంధ సంఘాలు బీ ఆర్ ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు అనుకూలంగా మద్దతునిస్తాయని సంఘం అధ్యక్షుడు కే.ఒడియన్ శ్రీనివాస్, కార్యదర్శి ఆదేపు రవి, కోశాధికారి అంకెం శ్రీకాంత్, నేతలు మంద జగన్, సీ హెచ్ మల్లేష్ లు ఓ ప్రకటనలో తెలిపారు. పద్మారావు గౌడ్ భారీ అడిక్యతతో విజయం సాధించేందుకు తమ సంఘం సహకరిస్తుందని పేర్కొన్నారు. కాగా పద్మశాలి సంఘం తనకు పూర్తి మద్దతు తెలుపుతూ తీర్మానించడం పట్ల పద్మారావు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. వారి అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కాంగ్రెస్? ఎక్కడ ఉంటే
# అక్కడ ఉగ్రవాదం

**నేరాల్లో రాజస్థాన్?కు అగ్రస్థానం**
**ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు**



తెలంగాణ వీణ జనరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ ఉంటుందో అక్కడ.. ఉగ్రవాదం, మహిళలపై దౌర్జన్యాలు, పేట్రేగిపోతాయని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. రాజస్థాన్‌లోని భరత్‌పుర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. బుజ్జగింపు విధానాలతో కాంగ్రెస్ పార్టీ.. సంఘ వ్యతిరేక శక్తులను పెంచిపోషించి రాజస్థాన్‌ను నేరాలు, అల్లర్లలో దేశంలోనే అగ్రస్థానానికి పంపిందని ఆరోపించారు. మహిళలు తప్పుడు అత్యాచారం కేసులు పెడతారని సీఎం అశోక్ గహ్లోత్? అన్నారనీ.. అలాంటి వారు మహిళలను కాపాడతారా అని మోదీ ప్రశ్నించారు. రాజస్థాన్ అంటే పురుషుల భూమి కాబట్టి అత్యాచారాలు తప్పక జరుగుతాయని కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ప్రధాని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతీ పండగ సమయంలో అల్లర్లు, రాళ్ల దాడులు జరుగుతున్నాయని మోదీ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటం, మహిళలకు సురక్షిత వాతావరణాన్ని కల్పించడం.. ''మోదీ ఇచ్చే గ్యారెంటీల''ని ప్రధాని స్పష్టం చేశారు. మహిళల నమ్మకాన్ని కాంగ్రెస్ వమ్ము చేసిందని.. ఇటువంటి కారణాల వల్లే సీఎం అశోక్ గహ్లోత్‌కు ఓట్లు పడవని చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 'మాంత్రికుడి (సీఎం గహ్లోత్)'కి ఓట్లు వేయొద్దని ప్రజలు నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు. దీంతో డిసెంబరు 3న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాయమైపోతుందని అన్నారు. రాళ్లదాడులు, కర్ఫ్యూలు రాజస్థాన్‌లో నిత్యకృత్యంగా మారాయి. కాంగ్రెస్ ఎక్కెడెక్కడ గెలుపొందుతుందో అక్కడక్కడ ఉగ్రవాదులు, నేరగాళ్లు ఉంటారు. కాంగ్రెస్‌కు బుజ్జగింపులే సర్వస్వం. దాని కోసం ఎంతకైనా దిగజారుతుంది. ఒకవైపు భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోంది. మరోవైపు గత ఐదేళ్లలో రాజస్థాన్.. అవినీతి, అల్లర్లు, నేరాల్లో మొదటి స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ తన బుజ్జగింపు విధానాలతో నేరస్థులకు స్వేచ్ఛనిస్తోంది. ఇందుకోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేందుకూ వెనుకాడదని అన్నారు. కాంగ్రెస్? అధికారంలో ఉన్న చోట అవినీతి, దోపిడీ.. బీజేపీ పాలనలో అభివృద్ధి జరుగుతోందన్నారు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా. రాజస్థాన్?లోని జోధ్?పుర్?లో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న నడ్డా.. కాంగ్రెస్?పై విరుచుకుపడ్డారు. రాజస్థాన్?ను అవినీతి, మహిళలపై వేధింపులలో అగ్రస్థానంలో నిలబెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలు, రైతులకు న్యాయం చేస్తామని చెప్పారు. గహ్లోత్? ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించకుండా.. ముఖ్యమంత్రి కుర్చీని కాపాడుకునే పనిలోనే పడ్డారని తెలిపారు.

## బందరు హిందూకళాశాల
# పీక పిసికేశారు

**నిధులు లేక జీతాలు చెల్లించలేక దైన్యస్థితి**
**ఆనాటి కళాశాలను భ్రష్టుపట్టించారు**
**జనసేనాని పవన్ కళ్యాణ్ ఆవేదన**

తెలంగాణ వీణ, అమరావతి : మచిలీపట్నం హిందూ కళాశాల నేడు వైసీపీ పాలకుల నిర్లక్ష్యానికి మసకబారిపోతోందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ మీడియాతో మాట్లాడుతూ..'ఎంతో ఉదారత... మరెంతో సదాశయంతో ఆవిర్భవించిన హిందూ కళాశాల దైన్య స్థితిని చూశాక తీవ్రమైన ఆవేదన కలుగుతోందన్నారు. చివరకు అధ్యాపకులు, సిబ్బందికి నెలనెలా జీతాలు ఇవ్వలేని దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఎయిడెడ్ కళాశాలగా రూపాంతరం చెందిన ఈ సంస్థకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉంది. అయితే ఈ కళాశాలకు నిధులు రావడం ఆగిపోగా, బకాయిలు రూ.2 కోట్ల వరకు చేరుకున్నాయి. జీతాలు లేక అల్లాడిపోతున్న సిబ్బంది చివరకు చేసేది లేక కోర్టు మెట్లు ఎక్కారని తెలిసింది. కళాశాల పేరు మీద 14 ఎకరాల భూమి ఉంది. భవిష్యత్తులో మరెన్నో విద్యాసంస్థల ఏర్పాటుకు ఈ స్థలాన్ని రిజర్వు చేసి.. కళాశాల కమిటీ యాజమాన్యం ఉంచింది. అయితే సిబ్బంది జీతాలు చెల్లించడానికి ఈ భూములను అమ్మకానికి పెట్టిన విషయం తెలిసి చాలా బాధ కలిగిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. 1856లో స్థాపించిన హిందూ కళాశాల పునర్ వైభవానికి కృషి చేయాల్సి ఉందన్నారు. జగనన్న విద్యా కానుక పేరిట నాసిరకం బ్యాగులు, బూట్లు విద్యార్థులకు ఇచ్చి కోట్లు కొల్లగొట్టడానికి దారులు వెతికిన ప్రభుత్వ పెద్దలకు.. ఉన్నతాశయంతో ఏర్పాటైన ఈ కళాశాలకు రూ.2 కోట్లు ఇచ్చేందుకు దారులు కనపడలేదంటే ఆశ్చర్యమే.ఈ ప్రభుత్వ విద్యా విధానం చూస్తుంటే 'ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందంట!' అన్న సామెత గుర్తుకు వస్తోంది. ఉగ్గు పాలతోనే పిల్లలందరికి ఇంగ్లీష్ నేర్పుతామంటున్నజగన్ సర్కారు .. ఉన్నతమైన ఆశయంతో ఏర్పాటైన మచిలీపట్నం కళాశాలను ఎందుకు రక్షించడం లేదో అర్థం కావడం లేదు. ఎంతో చరిత్ర కలిగిన ఈ కళాశాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వైసీపీ సర్కారు... ఈ కళాశాల పునర్ వైభవానికి కృషి చేయకపోతే ఎన్నికల అనంతరం జనసేన పార్టీ ఆ బాధ్యతను తీసుకుంటుందని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.




# దక్షిణ గాజా నుంచి పారిపోండి

**పాలస్తీనీయులకు ఇజ్రాయెల్ హెచ్చరికలు**
**దక్షిణ గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో 32 మంది మృతి**



తెలంగాణ వీణ జనరల్ : దక్షిణ గాజాలోని పౌరులు తక్షణమే ఆ ప్రాంతం నుంచి తరలిపోవాలని ఇజ్రాయెల్ తాజా హెచ్చరికలు జారీ చేసింది. దీంతో గాజావాసులు మళ్లీ వలసబాట పట్టక తప్పేలా కన్పించట్లేదు. హమాస్‌ను అంతం చేయడమే లక్ష్యంగా ఉత్తర గాజాలో భీకర దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ ఇప్పుడు దక్షిణ గాజాపై దృష్టిపెట్టింది. ఈ ప్రాంతంలోని పాలస్తీనీయులు తక్షణమే పశ్చిమ ప్రాంతానికి పారిపోవాలని తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణ గాజాపైనా ముమ్మర దాడులకు సిద్ధమైన ఐడీఎఫ్.. పౌరులు తరలిపోవాలని ఆదేశాలిచ్చింది. ఇప్పటికే దక్షిణ గాజాలోని కొన్ని ప్రాంతాలపై ఇజ్రాయెల్ దాడి చేసింది.''ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించాం. ఇది అంత సులభం కాదని మాకు తెలుసు. అయితే, ఎదురుకాల్పుల్లో పౌరులు చిక్కుకోకూడదని మేం భావిస్తున్నాం'' అని ఓ ఇజ్రాయెల్ అధికారి వెల్లడిరచారు. దక్షిణ గాజా నగరమైన ఖాన్ యూనిస్‌లో 4లక్షల వరకు జనాభా ఉంటారు. దీనికి తోడు.. ఇటీవల ఉత్తర గాజాలో ఇజ్రాయెల్ విరుచుకుపడటం వల్ల అనేక మంది దక్షిణ ప్రాంతానికి వలస వచ్చారు. ఇప్పుడు వీరందరినీ పశ్చిమ ప్రాంతానికి తరలి వెళ్లాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు చేసింది. అక్కడైతే మానవతా సాయం పొందేందుకు సులువుగా ఉంటుందని పేర్కొంది. దీంతో మళ్లీ వలస బాట పట్టక తప్పేలా లేదని పాలస్తీనీయులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఎలిమెంటరీ స్కూల్‌లో రాకెట్లు, గ్రనేడ్లు.. శనివారం తెల్లవారుజామున ఖాన్ యూనిస్ నగరంలోని ఓ ప్రాంతంపై ఇజ్రాయెల్ బాంబు దాడులకు పాల్పడిరది. ఈ ఘటనలో 26 మంది మరణించినట్లు పాలస్తీనా మీడియా కథనాలు వెల్లడిరచాయి. ఇందులో అత్యధికులు చిన్నారులేనని పేర్కొన్నాయి. మరోవైపు, ఉత్తర గాజాలో అణువణువు తనిఖీలు చేస్తున్న ఐడీఎఫ్ దళాలు.. హమాస్ స్థావరాలను బట్టబయలు చేస్తున్నాయి. తాజాగా ఓ కిండర్‌గార్డెన్, ఎలిమెంటరీ స్కూల్‌లో ఇజ్రాయెల్ బలగాలు పెద్ద ఎత్తున ఆయుధాలను గుర్తించాయి. మోర్టార్ షెల్స్, రాకెట్ ప్రొపెల్లడ్ గ్రనేడ్లు, ఇతర మారణాయుధాలను హమాస్ ఈ స్కూళ్లలో భద్రపర్చినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. అందుకు సంబంధించిన వీడియోలను విడుదల చేసింది. ఇజ్రాయెల్ దాడులు వల్ల గాజా పట్టీలో ఇంధన కొరత ఏర్పాడిరది. దీంతో కమ్యూనికేషన్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడిరది. బయటి ప్రపంచంతో గాజాకు సంబంధాలు తెగిపోయాయి. ఇంధన కొరత వల్ల ఇంటర్నెట్, ఫోన్ నెట్‌వర్క్‌లను మూసివేసినట్లు ప్రధాన పాలస్తీనా టెలికాం ప్రొవైడర్ తెలిపింది. కమ్యూనికేషన్ వ్యవస్థను పునరుద్ధరించాలంటే ఇంధనం అవసరమని.. అందుకు అంతర్జాతీయ సంస్థలు ఇజ్రాయెల్‌ను ఒప్పించాలని కోరింది. ఈ యుద్ధం వల్ల గాజాలో ఆహారం దొరక్క ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 11 వేల మందికి పైగా తమ ప్రజలు ప్రాణాలు కోల్పోయారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. మరోవైపు హమాస్ దాడుల్లో 12 వందల మంది తమ పౌరులు మరణించారని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇన్నాళ్లు ఉత్తర గాజా ప్రాంతాన్ని మాత్రమే టార్గెట్ చేసిన ఇజ్రాయిల్ ఆర్మీ, ఇప్పుడు హమాస్‌ని పూర్తిగా నిర్మూలించడానికి దక్షిణ గాజాపై కూడా ఫోకస్ చేసింది. దక్షిణ గాజా లక్ష్యంగా ఇజ్రాయిల్ వైమానిక దళం దాడులు చేసింది. శనివారం జరిగిన ఈ దాడుల్లో 32 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. గతంలో ఉత్తరగాజాను ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ గాజా ప్రజలను హెచ్చరించింది. లక్షలాది మంది ప్రాణాలు చేత పట్టుకుని దక్షిణ ప్రాంతానికి వెళ్లారు. అయితే ఇప్పుడు దక్షిణ గాజాపై కూడా దాడులు మొదలయ్యాయి. 4 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న ఖాన్ యూనిస్ లోని ప్రజల పరిస్థితి, మానవతా సంక్షోభం మరింత దిగజారే అవకాశం ఉంది. ''మేము ప్రజల్ని వేరే ప్రాంతాలకు వెళ్లాలని కోరాము, వారిలో చాలా మందికి అది సులభం కానది తెలుసు. కానీ ఎదురుకాల్పుల్లో ప్రజలు చిక్కుకోవడం చూడకూడదని అనుకుంటున్నాము'' అని ఇజ్రాయిల్ పీఎం బెంజిమిన్ నెతన్యాహు సహాయకుడు మార్క్ రెగెవ్ శుక్రవారం అన్నారు. గాజా స్ట్రిప్‌లోని 23 లక్షల జనాభాలో సగం మంది ఇప్పటికే వేరే ప్రాంతాలకు తరలివెళ్లారు. ముఖ్యంగా హమాస్ కు పట్టు ఉన్న గాజా నగరంలో పాటు ఉత్తరగాజాపై ఇజ్రాయిల్ బలగాలు విరుచుకుపడుతున్నాయి. కీలక హమాస్ కమాండర్లను, వారి స్థావరాలను మట్టుబెడుతున్నాయి. ఇప్పటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 12 వేల మంది పాలస్తీనియన్లు మరణించారు. ఇందులో 5 వేల మంది పిల్లలు ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే గాజాలోని ఆస్పత్రులను హమాస్ కమాండ్ సెంటర్లుగా, షెల్టర్లుగా, ఆయుధ కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నట్లు ఇజ్రాయిల్ బహిర్గతం చేసింది. దీంతో గాజా నగరంలోని అతిపెద్ద ఆస్పత్రి అయిన అల్ షిఫా ఆస్పత్రిని టార్గెట్ చేసింది. ఈ ఆస్పత్రి కంప్యూటర్లలో బందీలకు సంబంధించిన ఫుటేజ్ లభించింది. దీంతో పాటు ఆస్పత్రి కింద సొరంగాలను ఇజ్రాయిల్ ఆర్మీ కనుగొంది. యుద్ధం తీవ్రరూపం దాలుస్తున్న తరుణంలో అల్ షిఫా ఆస్పత్రిలోని రోగులు బయటకు వెళ్తున్నారు. శనివారం ఇజ్రాయిల్ సైన్యం ఆస్పత్రిని ఖాళీ చేయమని చెప్పిందని ఆస్పత్రి డైరెక్టర్ చెప్పిన నేపథ్యంలో రోగులు కాలినడకన వేరే ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. అయితే ఇజ్రాయిల్ సైన్యం మాత్రం ఈ ప్రకటనను ఖండిరచింది.

# కశ్మీర్‌లో రెండు ఎన్‌కౌంటర్లు



తెలంగాణ వీణ జనరల్ : జమ్మూకశ్మీర్‌లో శుక్రవారం జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఆరు గురు ఉగ్రవాదులు హతమయ్యారు. కుల్గాం జిల్లాలో రాత్రంతా భద్రతా బలగాలతో కొన సాగిన ఎన్ కౌంటర్‌లో అయిదుగురు ముష్కరులు హతం కాగా, రాజౌరీ జిల్లాలో మరొకరు మృతి చెందారు. కు ల్గాం జిల్లా నెహమా ప్రాంతంలోని సమ్నో గ్రామంలో అనుమానాస్పద కదలిక లపై అందిన సమాచా రం మేరకు గురువారం బలగాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి సోదాలు చేపట్టాయి. బలగాలపైకి ఉగ్ర వాదులు కాల్పులకు తెగబడటంతో ఎదురుకాల్పులు మొదలయ్యాయి. బలగాల దిగ్బంధనంలో చి క్కుకున్న ఉగ్రమూకలు రాత్రంతా కాల్పులు కొనసాగించాయి. ఉదయం కూడా కొనసాగిన కాల్పుల తో ఉగ్రవాదులు దాక్కున్న ఇంటికి నిప్పంటుకుంది. దీంతో, బయటకు వచ్చిన అయిదుగురూ బల గాల చేతుల్లో హతమయ్యారు. మొత్తం 18 గంటలపాటు ఎన్‌కౌంటర్ కొనసాగింది. మృతులను ల ష్కరే తోయిబాకు అనుబంధంగా ఉన్న పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్(పీఏఎఫ్ఎఫ్), ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)లకు చెందిన వారిగా గుర్తించినట్లు పోలీసులు చెప్పారు. వీరందరికీ వివిధ హింసా త్మక ఘటనలతో సంబంధముందని తెలిపారు. వీరి నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రి, నాలుగు ఏకే రైఫిళ్లు, రెండు పిస్టళ్లు, నాలుగు గ్రెనేడ్లు స్వాధీనం చేసుకున్నారు. మరో ఘటన.. రాజౌరీ జిల్లా బుధాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెహ్రోటే ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన బలగాల పైకి ఉగ్రవాదులు కాల్పులకు దిగారు. ఎదురుకాల్పుల్లో గుర్తు తెలియని ఒక టెర్రరిస్టు హతమయ్యా డు. సంఘటనా ప్రాంతంలో ఏకే`47 రైఫిల్, మూడు గ్రెనేడ్లు లభించాయి. ఘటన అనంతరం ఆ ప్రాంతంలో సోదాలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.


## హైదరాబాద్ నుంచి మరో నాలుగు
# నగరాలకు విమాన సర్వీసులు




తెలంగాణ వీణ జనరల్ : హైదరాబాద్ నుంచి మరో నాలుగు నగరాలకు విమాన స ర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సహకారంతో దేశీయ విమాన యాన సేవలను విస్తరించినట్లు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారులు తెలిపారు. వీటిలో మూడు నగరాలకు శుక్రవారం నుంచి (17వ తేదీ) సర్వీసులు ప్రారంభమయ్యాయి. హైదరా బాద్ నుంచి అమృత్‌సర్‌కు వెళ్లే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం రోజూ ఉదయం 07:30కి హైదరాబాద్ నుంచి బయల్దేరి 10.15కి అమృత్‌సర్‌కు చేరుకుంటుంది. ఇక లక్నో హైదరాబాద్ మధ్య వారానికి ఆరు సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమాన్ హైదరా బాద్ నుంచి మధ్యాహ్నం 2.30కి బయల్దేరి సాయంత్రం 4.35కి లక్నోకు చేరుకుంటుంది. అలాగే ఎ యిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతీరోజు సాయంత్రం 7.45 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి రా త్రి 9.30 గంటలకు కొచ్చిన్‌కు చేరుకుంటుంది. వంబర్ 28 నుంచి హైదరాబాద్` గ్వాలియర్ మధ్య వా రానికి మూడు సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ విమానం హైదరాబా ద్ నుంచి మధ్యా హ్నం 2.30కి బయల్దేరి సాయంత్రం 4.20కి గ్వాలియర్ చేరుకుంటుంది.

## కొత్త రూపం దాల్చి మళ్లీ
# విజృంభించనున్న కరోనా!!

తెలంగాణ వీణ జనరల్ : కరోనా వైరస్.. రెండేళ్లు ప్రపంచాన్ని గడగడలాడిరచింది. లక్షల్లో ప్రాణాలను బలి తీసుకున్న ఈ వైరస్ కొత్త రూపం దాల్చి మళ్లీ విజృంభించేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఓమిక్రాన్ వెరియంట్ ఉత్పవరివరతనమైన బీఏ 2.86 లేదా పిరోలా రూపంలో కోవిడ్ 19 బ్రిటన్‌లో వ్యాపించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దీని ప్రభావం భారత్‌పై కూడా పడనుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కోవిడ్ కొత్త వెరియంట్ వల్ల తీవ్ర స్థాయిలో ప్రమాదం ఉండకపోవచ్చు కానీ.. ఈ వ్యాధి లక్షణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. కోవిడ్-19 సోకిన వారిలో రుచి రుచి, వాసన కోల్పోవడం ప్రధాన లక్షణం. అయితే ఈ కొత్త వెరియంట్ బీఏ 2.86 లేదా పిరోలా సోకిన వారిలో అతిసారం, అలసట, నొప్పి, అధిక జ్వరం, ముక్కు కారటం, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని, దీని ప్రభావం ముందుగా ముఖంపై పడుతుందని వైద్యులు చెబుతున్నారు. కళ్లలో మంట, చర్మంపై దుద్దుర్లు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ వైరస్ శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేస్తుందని అంటున్నారు. బీఏ 2.86 లేదా పిరోలా రూపంలో ఓమిక్రాన్ వెరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతుందని, కేసుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని యూకే హెల్త్ సెక్యూరిటీ ఏజెన్సీ వెల్లడిరచింది. దీంతో ఈ వ్యాధిని ఎదుర్కొనేందుకు టీకాల ప్రచారాన్ని యూకే ప్రభుత్వం ముమ్మరం చేసింది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై యూకే హెల్త్ సెక్యూరిటీ దృష్టి పెట్టింది. కరోనా టీకా, బూస్టర్ డోస్ తీసుకోని వారు వెంటనే ఈ తీసకోవాలని వైద్యాధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. ఈ వైరస్ బారిన పడకుండ ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని, రద్ది ప్రదేశాలకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఇంట్లోనూ మాస్క్ ధరించడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. కాగా ఈ బీఏ 2.86 కేసులు గత జూలైలో కనిపించారు.




## పది బిల్లులను తమిళనాడు
# అసెంబ్లీ మరోసారి ఆమోదం



తెలంగాణ వీణ జనరల్ : గవర్నర్? వెనక్కి పంపిన బిల్లులపై కీలక నిర్ణయం తీసుకుంది తమిళనాడు ప్రభుత్వం. వెనక్కి పంపిన పది బిల్లులను తమిళనాడు శాసనసభ శనివారం మళ్లీ ఆమోదించి.. తిరిగి గవర్నర్ వద్దకు పంపించింది. బిల్లుల ఆమోదం విషయంలో గవర్నర్? ఆర్?ఎన్? రవి డ్రామాలు ఆడుతున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ విమర్శించారు. సుప్రీం కోర్టు జోక్యంతో రవి వెనక్కి పంపిన పది బిల్లులను తమిళనాడు శాసనసభ శనివారం మళ్లీ ఆమోదించింది. దీంతో మరోసారి ఆ బిల్లులు గవర్నర్? వద్దకు వెళ్లనున్నాయి. ఈ బిల్లులను మళ్లీ ఆమోదించేందుకు అసెంబ్లీ శనివారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఎలాంటి కారణాలు చెప్పకుండా గవర్నర్ వెనక్కి పంపిన బిల్లులను తిరిగి ఆమోదం కోసం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదిస్తూ సభ నిర్ణయం తీసుకుంది. ఈ సమయంలో ప్రతిపక్ష పార్టీలు అన్నాడీఎంకే, బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. గతంలో సభ ఆమోదం పొందిన 10 బిల్లులను గవర్నర్?.. నవంబర్? 13న తిరిగి వెనక్కి పంపిచారు. బీజేపీయేతర రాష్ట్రాలను కేంద్రం కావాలనే టార్గెట్ చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఒకవేళ బిల్లుల విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే ప్రభుత్వం నుంచి వివరణను కోరవచ్చు. గతంలో కూడా ఇటువంటి జరిగాయి. అలాంటివి ఏమి చేయకుండా అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను వెనక్కి తిరిగి పంపడం రాష్ట్ర అసెంబ్లీని గవర్నర్ అవమానించటమే తప్ప మరొకటి లేదు. గవర్నర్.. రాష్ట్ర ప్రజలకు, ప్రజాస్వామ్యానికి, చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గతంలో ఆమోదించిన బిల్లులను ఎటువంటి కారణాలు తెలపకుండానే గవర్నర్ ఆర్?ఎన్? రవి.. వెనక్కి పంపడం ప్రజ్యాస్వామ్యానికి విరుద్ధమని చర్చ సందర్భంగా స్టాలిన్? పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను గవర్నర్? అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. 2020, 2023లో రెండు బిల్లులను ఆమోదించగా.. మరో ఆరు బిల్లులను గత ఏడాది పాస్? చేశామని స్టాలిన్ అన్నారు. అయితే భారత రాజ్యాంగలోని ఆర్టికల్ 200 ప్రకారం మళ్లీ ఆ బిల్లులను ఆమోదించి.. గవర్నర్?కు పంపిస్తే.. ఇంతవరకు వాటిని పాస్ చేయలేదని సీఎం స్టాలిన్ చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ రూల్ 143 ప్రకారం ఈ బిల్లులను ఇంకోసారి పరిశీలించాలని తీర్మానంలో పేర్కొన్నారు.




రీరిలీజ్స్ పట్ల టాలీవుడ్ ఆడియెన్స్ కి

# ఇంట్రెస్ట్ తగ్గుతుందా

మన టాలీవుడ్ లో రీసెంట్ గా స్టార్ట్ అయ్యిన రీ రిలీజ్ ట్రెండ్ కి ఎలాంటి రెస్పాన్స్ వచ్చిందో తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ బాబు ఆ తర్వాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చిత్రాలు నుంచి స్టార్ట్ అయ్యిన ఈ ట్రెండ్ లో వారి చిత్రాలకి సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. అలా తర్వాత మరిన్ని టాలీవుడ్ చిత్రాలు అలానే తమిళ డబ్బింగ్ చిత్రాలు కూడా రిలీజ్ అయ్యి అనూహ్య స్పందనను తెలుగు ప్రేక్షకుల నుంచి అందుకున్నాయి.కానీ ఇప్పుడు మాత్రం ఈ రిలీజ్ లు ఎక్కువ అవుతూ వస్తుండడంతో ఆడియెన్స్ లో కూడా ఆసక్తి తగ్గుతున్నట్టే అనిపిస్తుంది. నార్మల్ ఆడియెన్స్ లోనే కాకుండా ఫ్యాన్స్ లో కూడా అంత ఆసక్తి కనిపించడం లేదు అనిపిస్తుంది. దీనికి లేటెస్ట్ గా వచ్చిన రీ రిలీజ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కెరీర్ లోనే ఓ క్లాసిక్ ఎంటర్టైనర్ "అదుర్స్" రీ రిలీజ్ అనే చెప్పాలి.దర్శకుడు వివి వినాయక్ తెరకెక్కించిన ఈ చిత్రానికి ఉన్న క్రేజ్ వేరు అయినా కూడా ఈ సినిమాకి ఇప్పుడు డల్ రెస్పాన్స్ నమోదు కావడం గమనార్హం. ఇక ఇదే కాకుండా రీసెంట్ గా వచ్చిన శంకర్ దాదా ఎంబీబీఎస్ కి కూడా మరీ అంతగా భారీ రెస్పాన్స్ రాలేదు. మరి వీటితో రీ రిలీజ్ చిత్రాలు ఎక్కువ అవ్వడం వల్లో లేక ఫ్యాన్స్ ఆడియెన్స్ కి కూడా ఆసక్తి తగ్గిపోవడం మూలానో మాత్రం ఈ ట్రెండ్ కి ముగింపు వచ్చేలా ఉందనే చెప్పాలి.




ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యేది

# అప్పటి నుండేనట?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కిస్తున్న లేటెస్ట్ మూవీ పుష్ప 2 షూటింగ్ ప్రస్తుతం వేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఈ మూవీకి సంబంధించి 60 శాతానికి పైగా షూటింగ్ పూర్తి అయినట్లు తెలుస్తోంది. ఇటీవల రిలీజ్ అయి బాక్సాఫీస్ వద్ద పెద్ద సక్సెస్ సొంతం చేసుకున్న పుష్ప మూవీకి సీక్వెల్ గా తెరకెక్కుతున్న పుష్ప 2 మూవీ పై అందరిలో భారీ అంచనాలు ఉన్నాయి. రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ వారు నిర్మిస్తుండగా దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.కాగా మ్యాటర్ ఏమిటంటే, ఈ మూవీ యొక్క ప్రమోషన్స్ ని వచ్చే ఏడాది ఏప్రిల్ నుండి స్టార్ట్ చేయాలని యూనిట్ ప్లాన్ చేస్తోందట. అక్కడి నుండి వరుసగా టీజర్, సాంగ్స్ తో పాటు ఇతర ప్రమోషనల్ ఈవెంట్స్ ని ప్రారంభించి ఎప్పటికప్పుడు ఆడియన్స్ ని ఫ్యాన్స్ ని తమ సినిమాకి బాగా కనెక్ట్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నారట. ఇక ఈ మూవీ వచ్చే ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగష్టు 15న గ్రాండ్ గా పలు భాషల ఆడియన్స్ ముందుకి రానున్న విషయం తెలిసిందే.



జెట్ స్పీడ్ లో గోపీచంద్,

# శ్రీను వైట్ల ప్రాజెక్ట్.!

మన టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ హీరోగా ఇప్పుడు చిత్రాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాల్లో టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్లతో స్టార్ట్ చేసిన ప్రాజెక్ట్ కూడా ఒకటి. గత కొన్నాళ్ల కితమే అనౌన్స్ చేసిన ఈ చిత్రంతో శ్రీను వైట్ల చాలా కాలం తర్వాత బౌన్స్ బ్యాక్ ఇవ్వబోతుండగా గోపీచంద్ కెరీర్ లో 32వ సినిమాగా అయితే దీనిని తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాపై అయితే ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది.ఈ చిత్రం షూటింగ్ అయితే ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో కంప్లీట్ అవుతుంది. మేకర్స్ ప్రస్తుతం గోవాలో సినిమా షూటింగ్ చేస్తుండగా అక్కడ ఆకొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారట. దీనితో సినిమా మాత్రం ఎలాంటి గ్యాప్ లు లేకుండా ప్లానింగ్ ప్రకారం కొనసాగుతుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తుండగా చిత్రాలయం స్టూడియోస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.




# ఆకట్టుకుంటున్న 'అర్జన్ వైలీ' లిరికల్ సాంగ్

రణబీర్ కపూర్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్ గా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ యాక్షన్ లవ్ పాన్ ఇండియన్ ఎంటర్టైనర్ మూవీ యానిమల్. ప్రారంభం నాటి నుండి అందరిలో భారీ స్థాయి అంచనాలు ఏర్పరిచిన ఈ మూవీ నుండి ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ టీజర్, మూడు సాంగ్స్ అందరినీ ఆకట్టుకోగా నేడు అర్జన్ వైలీ అనే పల్లవితో సాగే పంజాబీ లిరికల్ వీడియో సాంగ్ ని రిలీజ్ చేశారు మేకర్స్.అయితే అన్ని భాషల్లో కూడా ఈ పాట ఉంటుందని మేకర్స్ తెలిపారు. భూపీందర్ బబ్బల్ రాసి అద్భుతంగా ఆలపించిన ఈ సాంగ్ ని మన్నన్ భరద్వాజ్ కంపోజ్ చేశారు. కాగా ఈ సాంగ్ ప్రస్తుతం యూట్యూబ్ లో అందరినీ ఆకట్టుకుంటూ మంచి వ్యూస్ సొంతం చేసుకుంటోంది. భద్రకాళి పిక్చర్స్, సినీ వన్ స్టూడియోస్, టి సిరీస్ ఫిలిమ్స్ సంస్థలు ఈ మూవీని నిర్మిస్తున్నాయి. కాగా యానిమల్ మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి డిసెంబర్ 1న ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నారు.



# లేటెస్ట్..నార్త్ లో "సలార్" డిస్ట్రిబ్యూటర్ లాక్.!


పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రంపై అయితే ఓ ఆన్ ఇండియా ఆడియెన్స్ లో ఓ రేంజ్ అంచనాలు నెలకొనగా మేకర్స్ రీసెంట్ గా ఒకొక్క రాష్ట్రానికి సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సంస్థల్ని రివీల్ చేస్తుండగా ఇప్పుడు అవైటెడ్ నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ సంస్థని అయితే మేకర్స్ రివీల్ చేశారు. మరి దీనితో ఈ చిత్రాన్ని ప్రముఖ సంస్థ ఏఏ ఫిల్మ్స్ వారు గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నట్టుగా మేకర్స్ కన్ఫర్మ్ చేసారు. మరి దీనితో అయితే నార్త్ ఇండియా లో సలార్ ఆగమనం గ్రాండ్ లెవెల్లో ఉంటుంది అని చెప్పాలి. ఇక ఈ భారీ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా హోంబళే ఫిల్మ్స్ వారు నిర్మాణం వహించారు. అలాగే ఈ చిత్రాన్ని మేకర్స్ ఈ డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు.



# రల్డ్ కప్ ఫైనల్ కోసం రూపొందించిన పిచ్ పై ఆసీస్

**సారథి కమిన్స్ ఆసక్తికర వ్యాఖ్యలు**
**నువ్వా నేనా అంటున్న టీమిండియా, ఆసీస్**
**పిచ్ ను పరిశీలించిన ఇరు జట్ల కెప్టెన్లు**
**పిచ్ బాగానే ఉందన్న కమిన్స్**
**ఈ పిచ్ పై వరల్డ్ కప్ లో ఓ మ్యాచ్ ఆడినట్టుగా ఉందని వెల్లడి**

నేడు టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ టైటిల్ మ్యాచ్ కోసం ఏర్పాటు చేసిన పిచ్ ను టీమిండియా సారథి రోహిత్ శర్మ, ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ పరిశీలించారు.పిచ్ ను పరిశీలించిన అనంతరం పాట్ కమిన్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పిచ్ బాగుందని తెలిపాడు. అయితే ఇది ఇంతకుముందు ఉపయోగించిన పిచ్ లా కనిపిస్తోందని అభిప్రాయపడ్డాడు. బహుశా ఈ పిచ్ పై వరల్డ్ కప్ లో ఓ మ్యాచ్ (అక్టోబరు 14న టీమిండియా-పాకిస్థాన్ మ్యాచ్) జరిగి ఉంటుందని భావిస్తున్నానని కమిన్స్ పేర్కొన్నాడు. అయితే, పిచ్ స్వభావం ఎలాంటిదో చెప్పడానికి తానేమంత నిపుణుడ్ని కాదని, తనవరకైతే పిచ్ బాగానే ఉన్నట్టు కనిపించిందని వివరించాడు. తాను పిచ్ వద్దకు వెళ్లినప్పుడు గ్రౌండ్ సిబ్బంది నీళ్లతో తడిపి ఉంచారని, మరో 24 గంటలు గడిచాక దాన్ని మరోసారి పరిశీలిస్తే ఏదైనా చెప్పగలం అని కమిన్స్ అభిప్రాయపడ్డాడు.





## మేం ఆయన కోసం కప్ గెలవాలనుకుంటున్నాం రోహిత్ శర్మ

**రేపు అహ్మదాబాద్ లో వరల్డ్ కప్ ఫైనల్**
**ఆస్ట్రేలియాతో తలపడనున్న టీమిండియా**
**టీమిండియా విజయాల వెనుక ద్రావిడ్ ఉన్నాడన్న రోహిత్**
**ఆటగాడిగా ఒక్క వరల్డ్ కప్ కూడా గెలవని ద్రావిడ్**
**ఆ లోటును తాము తీర్చుతామన్న రోహిత్ శర్మ**

వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడుతూ టీమిండియా సారథి రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా విజయాల వెనుక ప్రధానమైన వ్యక్తి కోచ్ రాహుల్ ద్రావిడ్ అని చెప్పాడు. జట్టులోని ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించే ద్రావిడ్ వైఖరి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నాడు. అలాంటి వ్యక్తి కోసం తాము వరల్డ్ కప్ గెలవాలని కోరుకుంటున్నామని రోహిత్ శర్మ వెల్లడించాడు. ఇలాంటి చారిత్రక ఘట్టంలో తాను కూడా ఓ భాగం కావాలని ద్రావిడ్ తప్పకుండా ఆకాంక్షిస్తుంటాడని అభిప్రాయపడ్డాడు. "ఆటగాళ్లుగా మేం భిన్నమైన వాళ్లం. రాహుల్ భాయ్ ఆడినప్పటి రోజులకు, ఇప్పుడు నేను ఆడుతున్న రోజులకు చాలా తేడా ఉంది. తన అనుభవాలను ఆయన ఎప్పుడూ చెబుతుంటారు. మీరు ఎలా ఆడాలనుకుంటారో అలాగే ఆడండి అని భుజం తట్టి చెబుతారు" అని రోహిత్ శర్మ వివరించారు.భారత క్రికెట్ చరిత్రలో రాహుల్ ద్రావిడ్ కు ప్రత్యేక అధ్యాయం ఉంది. బ్యాటింగ్ లో దుర్భేద్యమైన టెక్నిక్ తో ప్రపంచ ప్రఖ్యాత బౌలర్లను దీటుగా ఎదుర్కొని టన్నుల కొద్దీ పరుగులు సాధించాడు. టెస్టుల్లో 13,288... వన్డేల్లో 10,889 పరుగులు నమోదు చేశాడు. 1996లో అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టిన ఈ కర్ణాటక కిశోరం 2012లో రిటైర్మెంట్ ప్రకటించాడు. మహోన్నత బ్యాట్స్ మన్ గా ఖ్యాతి పొందినప్పటికీ, సుదీర్ఘ కెరీర్ లో ఒక్క వరల్డ్ కప్ టైటిల్ కూడా లేకపోవడం ద్రావిడ్ కెరీర్ కు వెలితిగా ఉండిపోయింది. ఇప్పుడా లోటును పూరించాలని రోహిత్ సేన దృఢ నిశ్చయంతో ఉంది.

## ఇప్పుడు జరుగుతున్న వరల్డ్ కప్ కోసం మేం ఎప్పటి నుంచి సన్నద్ధమవుతున్నామో తెలుసా..?: రోహిత్ శర్మ

**రేపు వరల్డ్ కప్ ఫైనల్**
**వేదికగా నిలుస్తున్న అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియం**
**కప్ కోసం టీమిండియా, ఆసీస్ మధ్య అంతిమ పోరాటం**
**ఫైనల్ నేపథ్యంలో రోహిత్ శర్మ మీడియా సమావేశం**

ఆస్ట్రేలియాతో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ముంగిట టీమిండియా సారథి రోహిత్ శర్మ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ వరల్డ్ కప్ కోసం తాము రెండేళ్ల కిందటే సన్నాహాలు ప్రారంభించామని వెల్లడించాడు. తాను కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వరల్డ్ కప్ ను దృష్టిలో ఉంచుకుని సన్నద్ధమవుతున్నామని తెలిపాడు. జట్టులో ఏ ఆటగాడు ఏ పాత్ర పోషించాలన్న దానిపై స్పష్టత ఉందని, అప్పగించిన బాధ్యతలు నెరవేర్చగల సరైన ఆటగాళ్లను గుర్తించి వారిని జట్టులోకి తీసుకున్నామని వివరించాడు. టీమిండియా బృందంలో కోచ్ రాహుల్ ద్రావిడ్ పాత్ర ఎనలేనిదని రోహిత్ శర్మ తెలిపాడు. ఆటగాళ్లను తమ బాధ్యతలు నెరవేర్చేలా సన్నద్ధం చేయడంతో పాటు, ఆ దిశగా వారికి స్వేచ్ఛ, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పించడంలో ద్రావిడ్ పాత్ర అమోఘం అని కితాబునిచ్చాడు. 2022లో జరిగిన టీ20 వరల్డ్ కప్ లో టీమిండియా వైఫల్యం తర్వాత కూడా ద్రావిడ్ ఆటగాళ్లకు మద్దతుగా నిలిచాడని, దాన్ని బట్టే ఆయన ఏంటనేది అర్థమవుతుందని తెలిపాడు. "నేను, ద్రావిడ్ జట్టులో ఒక సుహృద్భావ వాతావరణం సృష్టించాం. దాని పట్ల ఎంతో సంతృప్తి చెందుతున్నా. బయటి చికాకులు ఆటగాళ్ల దరి చేరని విధంగా చర్యలు తీసుకున్నాం. ఆటగాళ్లు ఈ వాతావరణంలో చక్కగా ఇమిడిపోతున్నారు. ఆటగాళ్ల మధ్య సత్సంబంధాలు ఉన్నాయి. అది వారి ప్రదర్శనపై సానుకూల ప్రభావం చూపుతోంది. ఇక, 2011లో నా వరకు చాలా కష్ట సమయం అది. కానీ ఇప్పుడు ఎంతో సంతోషంగా ఉన్నాను. ఓ వరల్డ్ కప్ టోర్నీ ఫైనల్లో భారత జట్టుకు నాయకత్వం వహిస్తానని ఎప్పుడూ ఆలోచించలేదు. కానీ అది ఇవాళ జరిగింది" అని వివరించాడు. ఈ వరల్డ్ కప్ లో 23 వికెట్లతో అత్యధిక వికెట్ల వీరుడిగా కొనసాగుతున్న మహ్మద్ షమీ గురించి కూడా రోహిత్ మాట్లాడాడు. టోర్నీ తొలి భాగంలో షమీని జట్టులోకి తీసుకోకపోవడం కఠినమైన అంశం అని అభిప్రాయపడ్డాడు. అయితే ఆ సమయంలో షమీ... సిరాజ్, ఇతర పేసర్లకు ఎంతో మద్దతుగా నిలిచాడని కొనియాడాడు.

## రోహిత్ శర్మ అంత ధైర్యంగా ఆడడానికి కారణం అతడే: ఆశిష్ నెహ్రా

**వరల్డ్ కప్ లో విశేషంగా రాణిస్తున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ**
**తొలి పవర్ ప్లేలో బౌలర్లకు చుక్కలు చూపిస్తున్న రోహిత్ శర్మ**
**సెంచరీల మోత మోగిస్తున్న కోహ్లీ**
**ఆసక్తికర విశ్లేషణ చేసిన ఆశిష్ నెహ్రా**

భారత్ గడ్డపై జరుగుతున్న వరల్డ్ కప్ లో టీమిండియా సారథి రోహిత్ శర్మ తన ఫామ్ ను పతాకస్థాయిలో ప్రదర్శిస్తున్నాడు. దాదాపు ప్రతి మ్యాచ్ లోనూ జట్టుకు అవసరమైన శుభారంభం అందిస్తున్నాడు. బౌలర్ ఎవరన్నది లెక్క చేయకుండా బంతులను అలవోకగా స్టాండ్స్ లోకి పంపుతూ, తొలి పవర్ ప్లేలో టీమిండియా రన్ రేట్ డౌన్ కాకుండా చూసుకుంటున్నాడు. ఈ వరల్డ్ కప్ లో రోహిత్ శర్మ ఇప్పటివరకు 10 మ్యాచ్ లు ఆడి 550 పరుగులు చేశాడు.

అటు, విరాట్ కోహ్లీ సైతం తన కెరీర్ లోనే అత్యుత్తమ ఫామ్ లో ఉన్నాడు. వరల్డ్ కప్ లో సెంచరీల మోత మోగిస్తూ, ఇటీవలే 50వ సెంచరీతో వన్డే క్రికెట్ లో సచిన్ రికార్డును బద్దలు కొట్టాడు. వరల్డ్ కప్ లో దాదాపు ప్రతి మ్యాచ్ లోనూ బ్యాటింగ్ లైనప్ కు వెన్నెముక లాంటి ఇన్నింగ్స్ ఆడుతూ పరుగులు వెల్లువెత్తించాడు. ఈ మెగా టోర్నీలో కోహ్లీ ఇప్పటివరకు 10 మ్యాచ్ లు ఆడి 711 పరుగులతో టాప్ స్కోరర్ గా కొనసాగుతున్నాడు.

ఈ నేపథ్యంలో, రోహిత్ శర్మ, కోహ్లీల బ్యాటింగ్ పై టీమిండియా మాజీ పేసర్ ఆశిష్ నెహ్రా స్పందించాడు. "రోహిత్ శర్మ ఇంత నిర్భయంగా, ఇంత దూకుడుగా ఆడుతున్నాడు అంటే అందుకు కారణం విరాట్ కోహ్లీనే. కోహ్లీ ఉన్నాడన్న ధైర్యంతోనే రోహిత్ శర్మ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయగలుగుతున్నాడు. అదే సమయంలో విరాట్ కోహ్లీ మంచి టైమింగ్ తో బ్యాటింగ్ చేస్తూ ప్రతి మ్యాచ్ లో రాణిస్తున్నాడంటే అందుకు కారణం రోహిత్ శర్మే. రోహిత్ శర్మ ధాటిగా ఆడడం వల్ల, తర్వాత వచ్చే కోహ్లీపై ఒత్తిడి ఉండడం లేదు. దాంతో కోహ్లీ తనదైన శైలిలో ఆడగలుగుతున్నాడు. వీరిద్దరూ నాణేనికి రెండు వైపుల వంటివారు. జట్టు కోసం తమ వంతు కృషి చేస్తున్నారు" అని వివరించాడు.

## ఇక ప్రేక్షకుల్లోంచి తన పేరు వినిపించదు అని కోహ్లీ చెప్పాడు: నవీనుల్ హక్


**ఐపీఎల్ లో కోహ్లీ, నవీనుల్ హక్ మధ్య గొడవ**
**నవీనుల్ హక్ ను టార్గెట్ చేసిన కోహ్లీ ఫ్యాన్స్**
**ఇటీవల వరల్డ్ కప్ లో ఆత్మీయ ఆలింగనం చేసుకున్న వైనం**
**ఆ సమయంలో తాము ఏం మాట్లాడుకున్నామో వెల్లడించిన నవీనుల్ హక్**

టీమిండియా బ్యాటింగ్ లెజెండ్ విరాట్ కోహ్లీ, ఆఫ్ఘనిస్థాన్ పేసర్ నవీనుల్ హక్ మధ్య ఐపీఎల్ లో గొడవ జరగడం తెలిసిందే. ఇద్దరూ ఒకరిపైకి ఒకరు దూసుకెళ్లడం సోషల్ మీడియాలో కనిపించింది. ఆ గొడవ జరిగినప్పటి నుంచి నవీనుల్ హక్ ను కోహ్లీ అభిమానులు టార్గెట్ చేయడం మొదలుపెట్టారు. సోషల్ మీడియాలో భారీ ఎత్తున ట్రోలింగ్ చేయడమే కాదు, అతడు మ్యాచ్ ఆడుతుంటే స్టాండ్స్ లోంచి కోహ్లీ, కోహ్లీ అంటూ నినాదాలు చేసేవారు. అయితే, ఇటీవల ఢిల్లీలో వరల్డ్ కప్ మ్యాచ్ సందర్భంగా కోహ్లీ, నవీనుల్ హక్ ఆత్మీయ ఆలింగనం చేసుకుని తమ వివాదానికి ముగింపు పలికారు. ఆ సమయంలో కోహ్లీ తనతో ఏం చెప్పాడో నవీనుల్ హక్ తాజాగా వెల్లడించాడు. "ఈ వివాదానికి ఇంతటితో చరమగీతం పాడదాం అని కోహ్లీ చెప్పాడు. దాంతో నేను కూడా తప్పకుండా అలాగే చేద్దాం అన్నాను. ఆ తర్వాత కోహ్లీ... ఇక నుంచి తన పేరు ప్రేక్షకుల్లోంచి వినిపించదు అని చెప్పాడు. ఇప్పటి నుంచి వారు నీ పేరే జపిస్తారు అని అన్నాడు. మేమిద్దరం కలిసిపోయిన క్షణాలు చాలా గొప్పగా అనిపించాయి" అని నవీనుల్ హక్ వివరించాడు.



## వరల్డ్ కప్ ఫైనల్ ఆడబోయే పిచ్‌ను పర్యవేక్షించనున్న ఐసీసీ హెడ్ పిచ్ క్యూరేటర్ ఆండీ అట్కిన్సన్

బీసీసీఐ క్యూరేటర్లతో కలిసి పిచ్‌ను పరిశీలించనున్న అట్కిన్సన్యూజిలాండ్ వర్సెస్ ఇండియా సెమీఫైనల్ పిచ్‌ను మార్చారంటూ విమర్శలు వచ్చిన నేపథ్యంలో పర్యవేక్షణస్లో బ్యాటింగ్ ట్రాక్ తయారు చేస్తున్నారంటూ పేర్కొంటున్న పలు రిపోర్టులు



భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య వరల్డ్ కప్ 2023 ఫైనల్ మ్యాచ్ జరగనున్న అహ్మదాబాద్ మోతెరా పిచ్‌ను ఐసీసీ హెడ్ పిచ్ క్యూరేటర్ ఆండీ అట్కిన్సన్ పర్యవేక్షించనున్నారని తెలుస్తోంది. అట్కిన్సన్ ఇండియా నుంచి వెళ్లిపోవడంతో బీసీసీఐ క్యూరేటర్లు పిచ్‌ను సన్నద్ధం చేస్తున్నారంటూ తొలుత వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ అవాస్తవాలేనని, అట్కిన్సన్ పిచ్‌ను పర్యవేక్షించనున్నారని పీటీఐ పేర్కొంది. క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ సందర్భంగా బీసీసీఐ క్యూరేటర్లతో చేరతారని తెలిపింది. భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరిగిన మొదటి సెమీఫైనల్ మ్యాచ్‌కు పిచ్‌ను మార్చారంటూ ప్రమైన విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే.మరోవైపు.. శుక్రవారం బీసీసీఐకి చెందిన ఇద్దరు సీనియర్ గ్రౌండ్ స్టాఫ్ చీఫ్ ఆశిష్ భౌమిక్, తపోష్ ఛటర్జీతోపాటు భారత మాజీ సీమర్, బీసీసీఐ జీఎం(దేశీయ క్రికెట్) అబ్బే కురువిల్లేలు పిచ్ సన్నాహాలను నిశితంగా పరిశీలించారని పీటీఐ రిపోర్ట్ పేర్కొంది. హెవీ రోలర్‌ని ఉపయోగించి ఫైనల్ మ్యాచ్‌కు స్లో ట్రాక్‌ను సిద్ధం చేస్తున్నారంటూ ఇప్పటికే పలు రిపోర్టులు పేన్నాయి. మొదటి బ్యాటింగ్ చేసే జట్టుకు సానుకూలత ఉండొచ్చని సదరు రిపోర్టులు పేర్కొన్నాయి. అయి తే ఈ పిచ్‌ను ఉపయోగిస్తారా లేదా అనే దానిపై బీసీసీఐ లేదా ఇతర అధికారిక వర్గాల నుంచి ఎలాంటి సమాచారం.

## నేడు వరల్డ్ కప్ ఫైనల్స్... పిచ్ రిపోర్ట్ ఇదే!

**రేపు ఇండియా - ఆస్ట్రేలియా జట్ల మధ్య ఫైనల్స్**
**పిచ్ ను పరిశీలించిన రోహిత్ శర్మ, రాహుల్ ద్రావిడ్**

ఫస్ట్ బ్యాటింగ్ చేసే వాళ్లకు పిచ్ సహకరిస్తుందని సమాచారం వరల్డ్ కప్ 2023 తుది అంకానికి చేరుకుంది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో రేపు ఇండియా – ఆస్ట్రేలియా జట్ల మధ్య ఫైనల్స్ జరగనుంది. ఈ మెగా టోర్నీలో ఇంత వరకు ఓటమిని ఎరుగని టీమిండియా ఫైనల్స్ లో సైతం సత్తా చాటి, ప్రపంచకప్ ను కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. అహ్మదాబాద్ లో టీమిండియా ప్రాక్టీస్ సెషన్ కూడా మొదలు పెట్టింది. హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్ తో కలిసి కెప్టెన్ రోహిత్ శర్మ పిచ్ ను పరిశీలించాడు. బీసీసీఐ పిచ్ క్యూరేటర్లు ఆశిష్ భౌమిక్, తపోష్ ఛటర్జీ సహా స్థానిక క్యూరేటర్ జయేశ్ పటేల్ తో కాసేపు మాట్లాడారు. మరోవైపు, ఈ వరల్డ్ కప్ లీగ్ దశలో ఇదే స్టేడియంలో భారత్ – పాకిస్థాన్ తలపడ్డాయి. ఆ మ్యాచ్ కు నల్లమట్టితో కూడిన పిచ్ ను రూపొందించారు. ఇప్పుడు కూడా అదే రకమైన పిచ్ ను తయారు చేసినట్టు సమాచారం. ఆశిష్ భౌమిక్, తపోష్ ఛటర్జీలతో పాటు బీసీసీఐ జీఎం (డొమెస్టిక్ క్రికెట్) అభే కురువిల్లా పిచ్ ను క్లోజ్ గా మానిటర్ చేశారు. ఫైనల్స్ కోసం స్లో ట్రాక్ రెడీ చేసినట్టు సమాచారం. తొలుత బ్యాటింగ్ చేసే జట్టుకు అడ్వాంటేజ్ ఉండొచ్చని స్టేట్ అసోసియేషన్ క్యూరేటర్ ఒకరు తెలిపారు. తొలుత బ్యాటింగ్ చేసే జట్టు భారీ స్కోరు సాధించే అవకాశం ఉందని చెప్పారు. 315 పరుగులు చేస్తే... సెకండ్ బ్యాటింగ్ చేసే జట్టుకు ఇబ్బంది తప్పదని అభిప్రాయపడ్డారు.





## అనకొండను వేటాడేందుకే నన్ను కామారెడ్డికి పంపించారు

**ఓటుకు రూ.10వేలు ఇచ్చి గెలవాలని కేసీఆర్ చూస్తున్నారన్న టీపీసీసీ చీఫ్**

**ముదిరాజ్ బిడ్డలకు రాష్ట్రంలో ఒక్క సీటు ఇవ్వలేదని ఆగ్రహం**

**కేసీఆర్ వీధికుక్క, కేటీఆర్ పిచ్చికుక్క అంటూ తీవ్ర విమర్శలు**

**ఈ అసెంబ్లీ ఎన్నికలు కామారెడ్డి భవిష్యత్తును మారుస్తాయన్న రేవంత్ రెడ్డి**

తెలంగాణ వీణ, కామరెడ్డి : ఈ అసెంబ్లీ ఎన్నికలు కామారెడ్డి భవిష్యత్తును మార్చేవని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన బిక్కనూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గల్ఫ్ బాధితులను ఆదుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయలేదని, కనీసం కార్మికుల సంక్షేమ నిధి హామీ ఇచ్చి కూడా అమలు చేయలేదన్నారు. రైతుల భూములను మింగడానికే కేసీఆర్ కామారెడ్డికి వచ్చారన్నారు. ఇక్కడ ఓటుకు రూ.10వేలు ఇచ్చి గెలవాలని చూస్తున్నారన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో కేసీఆర్ అమ్మమ్మ ఊరే ఉంటే రైతులు చనిపోయినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేసీఆర్ గజ్వేల్‌లో భూములను ఊడ్చేశారని, ఊళ్ళకు ఊళ్లలో వేలాది ఎకరాలు బంధువులు కబ్జా పెట్టేశారన్నారు. గజ్వేల్‌లో ఏమీ మిగలలేదన్నారు. సిద్దిపేటలో అల్లుడు హరీశ్ రావు, కొడుకు కేటీఆర్ సిరిసిల్లను ఊడ్చేశారని ఆరోపించారు. అందుకే పచ్చగా కనిపించిన కామారెడ్డిపై ఇప్పుడు కన్నేశాడన్నారు. ముదిరాజ్ బిడ్డలకు రాష్ట్రం మొత్తంలో ఒక్క సీటు కూడా కేసీఆర్ ఇవ్వలేదన్నారు. ముదిరాజ్‌లకు సీట్లు ఇవ్వవు కానీ... ఓట్లు కావాలా? అన్నారు. కేసీఆర్ ఇక్కడకు వచ్చాడంటే... ఇక్కడ మీ భూములు కబ్జా చేసి, మిమ్మల్ని ముంచుతారన్నారు. నలభై ఏళ్లుగా షబ్బీర్ అలీని ఈ నియోజకవర్గం ప్రజలు ఈ స్థాయికి తీసుకువచ్చారని, అలాంటి ప్రజల భూములను కేసీఆర్ లాక్కోవడానికి వస్తున్నాడని తెలిసి ఆయన ఆందోళన చెందాడని చెప్పారు. అలాంటి సమయంలో కామారెడ్డి భూములను లాక్కోవడానికి వచ్చిన అనకొండను... అడవి నుంచి పల్లెలోకి వచ్చిన పులిని వేటాడేందుకు... బయటి నుంచి వేటగాడిని పిలిపించినట్లుగా తనను అధిష్ఠానం కామారెడ్డికి పిలిచిందన్నారు. కామారెడ్డికి వెళ్లి అక్కడ కబ్జా చేసేందకు వచ్చిన అనకొండను వేటాడాలని తనకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. అందుకే తాను ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నానని చెప్పారు. తాను కామారెడ్డిలో నామినేషన్ వేయడాన్ని చూసిన కేసీఆర్, కేటీఆర్ జీర్ణించుకోలేకపోయారన్నారు. అందుకే కేసీఆర్‌కు పిచ్చిలేసి జనగామలోని చేర్యాల సభలో తనను ఓ పిచ్చికుక్క అని తనపై ఇష్టారీతిన మాట్లాడారని చెప్పారు. కానీ దళితుడిని సీఎంగా చేస్తానన్న కేసీఆర్ మాట తప్పారని, ఇప్పుడేమో కేటీఆర్‌ను సీఎంగా చేసేందుకు సిద్ధపడ్డారన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను పిచ్చికుక్క, కేసీఆర్‌ను వీధికుక్క అని నిప్పులు చెరిగారు. ఈ పిచ్చికుక్కను, వీధికుక్కను తన్ని తరిమేయాలంటే అందరూ ఏకం కావాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు బంద్ కాదని, రైతుభరోసా కింద ప్రతి ఎకరానికి రూ.15వేలు ఇస్తామన్నారు.

## ముస్లిం సమాజానికి హిందూ యువతకు బండి సంజయ్ విజ్ఞప్తి



తెలంగాణ వీణ, హైదరాబాద్ : బీజేపీ సభకు వచ్చిన జనాన్ని చూసి సీఎం కేసీఆర్ గుండె పగిలిపోవడం ఖాయమని... బీజేపీ బంపర్ మెజార్టీతో గెలవడం తథ్యమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. మనలో హిందూ రక్తం ప్రవహిస్తే.. ఛత్రపతి శివాజీ వారసులమైతే.. నవంబర్ 3న ముథోల్‌లో విజయోత్సవాలు జరపవలసిందే అన్నారు. బండి సంజయ్ ఈ రోజు భైంసాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పార్టీ అభ్యర్థి రామారావు పటేల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ముథోల్‌ను దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు. భైంసా – నిర్మల్ మీదుగా మంచిర్యాల వరకు రైల్వే లైన్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. జాతీయ రహదారిని మహోర్ వరకు పొడిగించాలనే ప్రజల డిమాండును కేంద్రం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. ముథోల్ టెక్స్ టైల్ పార్క్, పీజీ కాలేజీ, ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణాలకు కృషి చేస్తానన్నారు. గోదావరి నదిపై ఎత్తిపోతల పథకాల ద్వారా ముథోల్ నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామన్నారు. పెండింగులో ఉన్న సుద్ధ వాగు ప్రాజెక్టు కాల్వ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. భైంసాను మైసాగా మారుస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ వాస్తవానికి ఆ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిందన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్ కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చెల్లని రూపాయి అన్నారు. వందలాది మంది యువత బలిదానాలతో ఏర్పడిన తెలంగాణకు కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. డిసెంబర్ 4వ తేదీన కేసీఆర్ మాజీ ముఖ్యమంత్రి కావడం తప్పదన్నారు.రామారావు పటేల్ గెలిచాక మళ్లీ ముథోల్ వస్తానని, ఇచ్చిన మాట ప్రకారం దత్తత తీసుకుంటానని, భైంసాను మైసాగా మారుస్తానని స్పష్టం చేశారు. భైంసాలో మజ్లిస్ గూండాల అరాచకాలు తన కళ్లముందు మెదులుతున్నాయన్నారు. బాధితులందరికీ న్యాయం చేస్తామన్నారు. పన్నెండు శాతం ఓట్ల కోసం బీఆర్ఎస్ ముస్లింలను నమ్ముకుంటే, కాంగ్రెస్ ముస్లిం మతపెద్దలను నమ్ముకుందని ఆరోపించారు. భైంసాలో నా హిందూ తమ్ముళ్లను మజ్లిస్ పార్టీ ఏ విధంగా హింసించిందో.. ఆ ఘటనలు మరువలేనన్నారు. దేవాదాయ శాఖ మంత్రి దేవుడిమాన్యాలు చెరబడుతూ ఓ వర్గం ఓట్ల కోసం ఈద్గాకు భూములను ధారాదత్తం చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడితే దాచిపెట్టింది ఎవరు? అని ప్రశ్నించారు. బాసర సరస్వతీ అమ్మవారికి రూపాయి ఇవ్వలేదన్నారు. ముస్లిం సమాజానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నానని.. ఓట్ల కోసమే మీ వద్దకు వస్తున్నారని, టోపీలు పెట్టుకొని నమాజ్ పేరుతో మిమ్మల్ని మోసం చేస్తున్నారన్నారు. మోదీ ప్రధాని అయ్యాక దేశంలో మతకల్లోలాలు లేవన్నారు. హిందూ యువకులు కూడా ఓటు బ్యాంకుగా మారాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల ఓటింగ్‌శాతం పెంచడమే లక్ష్యం

తెలంగాణ వీణ : రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లను చేస్తుంది. ఎన్నికల ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా.. ఓటర్లకు మరిన్ని సదుపాయాలను కల్పిస్తుంది. ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, ఈవీఎం కేటాయింపు వంటి పనుల్లో నిమగ్నమైంది. ఇందులో భాగంగా పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ కోసం వచ్చిన దరఖాస్తుల్లో సగం మాత్రమే ఆమోదం అయ్యాయని ఎన్నికల సంఘం తెలిపింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో ఇంటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు 28,057 మందికి అనుమతించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. 80 ఏళ్లు దాటిన వృద్ధులతో పాటు గుర్తింపు పొందిన జర్నలిస్టులు, ఎన్నికల విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు, దివ్యాంగులు తదితరులకు కలిపి మొత్తం 13 విభాగాల వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఈసీ కల్పించింది. 44,097 మంది 12డీ ఫారం ద్వారా దరఖాస్తు చేసినప్పటికీ వాటిని పరిశీలించి 28,057 మందిని అర్హులుగా గుర్తించారు. వీరిలో అత్యధికంగా సిద్ధిపేటలో 752 మంది ఉండగా, 36 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100 లోపు మంది ఉన్నారు. నవంబర్ 30న పోలింగ్ ఉండటంతో అంతకు ముందుగానే వీరు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ ఉపసంహరణ గడువు ముగియటం.. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ఖరారు కావడంతో అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఫారం 7ఏలు సిద్ధం చేసినట్లు డిప్యూటీ సీఈఓ సత్యవాణి తెలిపారు. అందుకు అనుగుణంగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే వారి కోసం పోస్టల్ బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేస్తున్నామని వివరించారు. శనివారం సాయంత్రం నాటికి ముద్రణ పూర్తవుతుందని.. గురువారం సాయంత్రం నుంచి చంచల్‌గూడ ప్రభుత్వ ముద్రణాలయంలో ప్రింటింగ్ ప్రారంభమైనట్లు సత్యవాణి తెలిపారు. సీఈవో వికాస్‌రాజ్, పోలీసు ఉన్నతాధికారులు ఈ ప్రక్రియను




పర్యవేక్షిస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులతో పాటు ఈసీ కేటాయించిన 13 విభాగాల వారు ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. అర్హులకు ముందస్తుగానే సమాచారం అందజేసి పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పెరిగిన ఓటర్లకు అనుగుణంగా 299 అదనపు పోలింగ్ కేంద్రాలకు కేంద్రం ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందని.. దీంతో రాష్ట్రంలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 35,655కు చేరుకొందని ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈవో సత్యవాణి వివరించారు. ఎన్నికల సమయంలో విధుల్లో పాల్గొనే పోలింగ్ అధికారులు, ప్రిసైడిరగ్ అధికారులు, పోలీసులు, ఇతర సిబ్బంది చాలా కీలకం. వారిలో చాలా మందికి సొంత ప్రాంతంలో ఎన్నికల విధులు నిర్వహించే అవకాశం ఉండదు. దీంతో వారు తమ ఓటుహక్కు వినియోగించుకోవడం సాధ్యం కాదు. కాబట్టి వారి సౌలభ్యం కోసం కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పిస్తుంది. తమ నియోజకవర్గానికి సంబంధించిన బ్యాలెట్?ను తీసుకొని ఓటు వేసి పోస్టులో పంపాల్సి ఉంటుంది.

# సీఎం పోస్ట్ వద్దు.. టూరిజం శాఖ ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరతా





**కార్నర్ మీటింగ్‌లలో కేటీఆర్**
**విజయవంతంగా కే టీ ఆర్ రోడ్ షోసికింద్రాబాద్ లో కే టీ ఆర్ కు ఘన స్వాగతం**

తెలంగాణ వీణ, సికింద్రబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అధికార బీఆర్ఎస్ చురుగ్గా పాల్గొంటుంది. సీఎం కేసీఆర్ ప్రతిరోజూ నాలుగు నియోజకవర్గాల్లో బహిరంగ సభలకు హాజరవుతుండగా, మంత్రులు హరీశ్, కేటీఆర్, కవితలు పలు నియోజకవర్గాలు, కార్నర్ మీటింగ్‌లలో మాట్లాడుతున్నారు. మంత్రి కేటీఆర్ తన తొమ్మిదిన్నరేళ్ల పాలనను ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందిస్తున్నారు. బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఐటీ, పురపాలక శాఖ మంత్రిగా ఉన్న ఆయన మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తాను తీసుకునే శాఖ విషయమై కీలక కామెంట్స్ చేశారు. మళ్లీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే టూరిజం శాఖ ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరతానని కేటీఆర్ వెల్లడిరచారు. దీంతో సీఎం పదవి వద్దంటూ టూరిజం శాఖ కావాలని కేటీఆర్ చెప్పడం ఆశక్తి కరంగామారింది. సీఎం కేసీఆర్ కొడుకు అయి వుంది.. ఆయన బాటలో నడవాల్సిన కేటీఆర్ సీఎం పదవి కాకుండా.. టూరిజం శాఖ కావాలనడంపై సర్వత్రా ఆశక్తి కరంగా మారింది. ఆరు దశాబ్దాల్లో కాంగ్రెస్ సాధించలేని అభివృద్ధిని తమ ప్రభుత్వం ఆరున్నరేళ్లలో సాధించిందన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి అపారమైన అవకాశాలున్నాయని, పెద్దఎత్తున రిజర్వాయర్ల నిర్మాణం తర్వాత మరింత మెరుగుపడిరదన్నారు. తెలంగాణలో వైద్య, ఆధ్యాత్మిక, క్రీడలు, అటవీ పర్యాటక రంగాలకు మంచి అవకాశాలు ఉన్నాయని వెల్లడిరచారు. హైదరాబాద్ చుట్టూ వారాంతపు విశ్రాంతి కేంద్రాలను అభివృద్ధి చేయాలి. పర్యావరణానికి హాని కలగకుండా గండిపేట, హిమాయత్‌సాగర్‌లలో కూడా పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాలి. మూతపడిన పరిశ్రమల సాంకేతిక–ఆర్థిక అంశాలను విశ్లేషించడానికి, బ్యాంకులతో మాట్లాడటానికి మరియు క్రెడిట్ సౌకర్యాలను పునర్నిర్మించడానికి ఒక ప్రత్యేక పారిశ్రామిక అభివృద్ధి విభాగం ఏర్పాటు చేయబడిరది. కాంగ్రెస్ హయాంలో తీవ్ర కరెంటు కోతలు, నీటి కష్టాలు ఉండేవి. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని సమస్యలను అధిగమించి సర్వతోముఖాభివృద్ధి సాధించింది. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్, బాలీవుడ్ హీరో, బీజేపీ ఎంపీ సన్నీడియోల్ హైదరాబాద్ ఎంతగా అభివృద్ధి చెందిందో గుర్తించారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఫాక్స్‌కాన్ అధినేత యాంగ్‌లీ హైదరాబాద్‌ను చూసి భారత్‌లా కనిపించడం లేదన్నారు. భాగ్యనగరం సాధించిన ప్రగతికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**విజయవంతంగా కే టీ ఆర్ రోడ్**

షోసికింద్రాబాద్ లో కే టీ ఆర్ కు ఘన స్వాగతం
బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు కు సికింద్రాబాద్ లో ఘన స్వాగతం లభించింది. అడ్డగుట్ట నుంచి చిలకలగుడా వరకు శనివారం సాయంత్రం నిర్వహించిన రోడ్ షో కు సికింద్రాబాద్ లోని వివిధ ప్రాంతాల నుంచి భారీ గా తరలివచ్చారు. అడ్డగుట్ట లోని రియో పాయింట్, మైలారగడ్డ లోని ఎస్.వీ.ఎస్ చౌరస్తా వద్ద నిర్వహించిన బహిరంగ సభల్లో వాహనం నుంచి కే టీ ఆర్ ప్రసంగించారు. ఎం ఎల్ ఏ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ కు మద్దతుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. బీ ఆర్ ఎస్ నేతలు, కార్యకర్తలతో పాటు పెద్ద సంఖ్యలో స్థానికులు స్వచంద్ధంగా తరలివచ్చి కే టీ ఆర్ కు స్వాగతం పలికారు. కళా బృందాలు తమ ఆట పాటలతో అందరినీ అలరించాయి. కే టీ ఆర్ ప్రసంగానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పద్మారావు గౌడ్ తో పాటు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు లింగాని ప్రసన్న లక్షి శ్రీనివాస్, సామల హేమ, రాసూరి సునీత, శైలజ లతో పాటు నేతలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు బంగారు భవిష్యత్తు

**కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకట్లు కమ్ముకుంటాయ్**
**జగిత్యాల ప్రచారంలో ఎమ్మెల్సీ కవిత**

తెలంగాణ వీణ, జగిత్యాల : బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కారు గుర్తుతోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని, కాంగ్రెస్ పార్టీ వస్తే రాష్ట్రమంతా కటిక చీకట్లు అలముకుంటాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి 55 ఏళ్ల పాటు అవకాశం ఇస్తే ఏమీ చేయలేదని, ఇప్పుడు మరొసారి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ అడగడం విడ్డూరంగా ఉందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తరఫున ఎమ్మెల్సీ కవిత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెరువులు నిండినా, ఎండిపోయినా చేపలు అక్కడే ఉంటాయి. కప్పలు మాత్రమే చెరువు నుంచి బయటికి వెళ్తాయి. బీఆర్ఎస్ పార్టీ చేపల వంటిది. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కప్పల వంటి వాళ్లన్నారు. ఉద్యమ సమయంలో అధికారంలో లేనప్పుడూ కూడా బీఆర్ఎస్ ప్రజలతో ఉందని, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజల్లోనే ఉందని చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ప్రజలు గెలుస్తారని, బీజేపీ గెలిస్తే ఎవరికీ లాభం లేదని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చెలాయించిన కాంగ్రెస్ తాగు, సాగు నీరు కూడా ఇవ్వలేదని, కాబట్టి మన గురించి మంచి ఆలోచన చేసే బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ నిధులు విడుదల కానివ్వకుండా ఎన్నికల సంఘానికి



కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఫిర్యాదు చేశారని విమర్శించారు. తెలంగాణ రాక ముందు పరిస్థితి ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో గమనించాలని కోరారు. పదేండ్ల సీఎం కేసీఆర్ పాలనలో పుష్కలమైన సాగునీటి వనరుల వల్ల రాష్ట్రంలో ధాన్యపు భాండాగారంగా మారిందని చెప్పారు. దేశంలో తెలంగాణను సీఎం కేసీఆర్ నంబర్ వన్‌గా తీర్చిదిద్దారని, గతంలో పనుల కోసం తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేవారని, ఇప్పుడు పనుల కోసం ఇతర రాష్ట్రాల వాళ్లు తెలంగాణకు వలస వచ్చే పరిస్థితి ఏర్పడిరదని చెప్పారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో బీడీ కార్మికులను కనీసం గుర్తించలేదని, దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. కటాఫ్ డేట్‌తో సంబంధం లేకుండా ఎన్నికల తర్వాత బీడీ కార్మికులందరికీ రూ.5 వేల పెన్షన్ వస్తుందని తెలిపారు. సౌభాగ్య లక్ష్మీ పథకం కింద పేద మహిళలకు నెలకు రూ.3 వేల పెన్షన్ ఇవ్వాలని, రాష్ట్రంలో



93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ రక్ష బీమా సౌకర్యం కల్పించాలని సీఎం కేసీఆర్ సంకల్పించారని వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపరీతంగా పెంచిన గ్యాస్ సిలిండర్‌ను సబ్సిడీ కింద రూ.400కే అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని పేర్కొన్నారు. రైతు బీమా మొత్తం పెంపు, సన్న బియ్యం పంపిణీ గురించి వివరించారు.




Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written